నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | అక్టోబర్ 10, 2023 | www.navatelangana.com

పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రంలో సోమవారం నుండి (మోడల్ కోడ్ఆఫ్కండక్ట్) ఎలక్షన్ కోడ్ అమలు కావడంతో ముందస్తుగా మండల కేంద్రంలో గోడలపై ఉన్న పోస్టర్లు,ఇతరత్రా బ్యానర్లను మండల అధికారులు తొలగింపు కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లోఎలాంటి ఆకర్షణకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు తదితర ప్రయోగాలు చేయవద్దని, ప్రజల హక్కులకు,శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలిగించవద్దని చెప్పారు.ఇట్టి నిబంధలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, ఏపిఓ సుశీల్కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ లో సోమవారం కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ నగర్‌లో రూ.90 లక్షలతో చేపడుతున్న నూతన కమిటీ హాల్, సీసీ రోడ్లు, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఉదయం 10 గంటలకు కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య శంకుస్థాపనలు చేశారు.బీఆర్ఎస్ ఎన్టీఆర్నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పిట్ట నగేష్, అడుప మహేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్, నాయకులు కొత్తపల్లి యాదగిరి, ఈర్ల రాజు, బొల్లె సాంబయ్య, ల్యాగల బిక్షపతి, పల్లెపాటి రమేష్ రెడ్డి, సారంగం, వడ్ల రవి, చెల్పూరి సుజాత, ఆకుల వనజ, అన్నపూర్ణ, నజిమా, యాకూబి, కవిత, ప్రభావతి, రాజమణి, చెరుకు హరిబాబు, కస్తూరి భరత్, బొజ్జ కిరణ్, వినయ్ సుధీర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం సమస్యల వలయంలో చిక్కుకొందన్నారు. ప్రధానంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచామని ప్రకటించిన అమలు కాలేదన్నారు. యేడాది నుంచి హాస్టల్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల వార్డెన్ అప్పులు చేసి మరి తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగేండ్ల నుంచి సుమారు రూ. 5,177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చదువులు మానేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా చిన్నచిన్న ప్రైవేట్ విద్యాసంస్థలు సరైన సమయంలో స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ రాక కళాశాలలో మూతపడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. కళాశాలపై ఆధారపడిన ఉపాధ్యాయులు రోడ్డుపై పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, అర్జున్, కృష్ణ, రాజ,ప్రశాంత్,కిరణ్, కిషోర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మార్కెట్‌కు వచ్చే రైతులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంసిపిఐ (యు) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి గోవర్ధన్ రాజ్ కోరారు. సోమవారం గోవర్ధన్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంసిపిఐ (యు) ప్రతినిధులు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని అక్షయపాత్ర ద్వారా రైతులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా గోవర్ధన్ రాజు మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద రెండవ మార్కెట్ గా పేరుపొందిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు నాణ్యమైన భోజనం, సరైన వసతి కల్పించడం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్, అనూష, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేపడుతున్న మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద రాజు పిలుపునిచ్చారు. సోమవారం 18వ డివిజన్ ప్రతాప్ నగర్ లోని అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మంద రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకోసం మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర అలంపూర్ నుండి ప్రారంభమై హైదరాబాదులో ముగుస్తుందని, ముగింపు సందర్భంగా హైదరాబాదులో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు యువకులు మహిళలు విద్యార్థులు ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తొలితరం ఉద్యమనాయకుడు పోలేపాకయాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లె ఉదయ్, ఎంఎస్పి తూర్పు ఇంచార్జ్ ఈర్లకుమార్, నాయకులు తాళ్ల రమేష్, ఇనుముల పూర్ణయ్య, ఈసంపల్లిరాజు, మాసాని గోపాల్, ధర్మన్న, సుధాకర్, మల్లన్న, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సెయింట్ థెరిస్సా విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నెక్కొండ



హైదరాబాద్‌లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగిన తెలంగాణ కప్ రెండవ ఇంటర్నేషనల్ మార్షియల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2023లో నెక్కొండ సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి అవార్డులు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకుబ్ రెడ్డి తెలిపారు. కరాటే లోని కటా విభాగంలో మాలోత్ భరత్ కుమార్ రెండవ స్థానాన్ని, బాలికల విభాగంలో బి.కీర్తి రెండవ స్థానం, బి.లాస్యశ్రీ మూడోస్థానాన్ని బి.అఖిల్ బ్రాంజ్ మెడల్‌ను సాధించారన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చల్లా యాకుబ్ రెడ్డి, ప్రిన్సిపల్ మమతారెడ్డిలు విద్యార్థులకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కరాటే మాస్టర్ కిరణ్‌కుమార్, మాలోతు దేవేందర్, రమేష్, పీఈటీ రఘు, శ్రీనివాస్, శ్రీకాంత్, సుధాకర్, రమ్య ,లావణ్య ,శ్రావణి , అనిత పాల్గొన్నారు.


ఏజీఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం సర్పంచ్ మాలోతు ప్రమీల గోపినాయక్ నేతృత్వంలో ఏజీఎఫ్ ఆధ్వర్యంలో ఉట్టితండా యూత్ సభ్యులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామల వెంకట్రామరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వీరన్ననాయక్,పార్టీ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ రాజ్యమే

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజక వర్గంలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని త్వరలో జెండా ఎగురవేయడం తథ్యమ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు కూసం రామచందర్ ఆధ్వర్యంలో పర్వతగిరి గ్రామబూత్ కన్వీనర్‌లకు కాంగ్రెస్ ఆరుగ్యారంటీ పథకాల కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు పథకాల తీరుపై ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు సరైనన్యాయం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్‌రావు, సునీల్‌రావు, మాధవరావు, పోకల శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పటిష్ట నిర్వహణకు సన్నద్ధం కావాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల కనుగుణంగా ఎన్నికలు పటిష్టంగా నిర్వహించు టకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై పై అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తెలంగాణరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయపార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్‌లలో మంత్రులఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్‌కమ్‌ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికలవిధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు.

2023 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 80 ఏళ్ళ పై బడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని, దీనికి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్‌పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్ధుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్‌లో అన్నిఅంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్ధులకు రాతపూర్వకంగా సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసు కోవాలని, అక్టోబర్ 30 వరకు వచ్చే నూతన ఓటరు దరఖాస్తులను పరిశీలించాలని, ఓటింగ్ స్లిప్పు ల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆర్ ఓ లు షేక్‌రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, సంభం దిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రతీఒక్కరూ సహకరించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర పి.ప్రావీణ్య**
- **ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదుకు కంట్రోల్ రూమ్**

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో అసంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాం తంగా నిర్వహించుటకు అందరూ సహకరించాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్‌పి.ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రకటన విలువరించిన దష్ట్యా జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారని 10వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవ చ్చునని 13న స్క్రూటిని జరుగుతుందని ,15న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చని తెలి పారు. నవంబర్ 30న ఎన్నికలు జరుగుతాయని,డిసెంబర్ 3న ఫలితాలు వెలువడడంతో డిసెంబర్ 5న ఎన్నికలు సమాప్తం అవుతాయన్నారు. వరంగల్‌జిల్లాలోని 103 -నర్సంపేట, 106 వరంగల్ తూర్పు, 107వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 7,33,454 మంది ఓటర్లు కాగా మహిళలు 3,72,181, పురుషులు 3,60,915 మంది, 18-19 యువఓటర్లు 18,541 మంది ఉన్నారన్నారు. పిడబ్ల్యుడి వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అభ్యర్థులు ముందుగా ప్రకటనలు ఇస్తే ఎంసిఎంసి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఓటర్లు ముందస్తుగా వారి ఓటును ఆన్లైన్లో చెక్ చేసుకోవాలన్నారు. ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వారికి ఇష్టం వచ్చినవారికి ఓటు వేయా లన్నారు. జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరుగ కుండా సజావుగా నిర్వహించించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ఫిర్యాదుల కొరకు కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1950, 0870 2530811, వాట్స్ అప్ నెం. 9154252936 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి కు ఆర్డీవో కృష్ణవేణి, వరంగల్ తూర్పుకు జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వానాబాషా



, వర్ధన్నపేట నియోజకవర్గానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకాడే రిటర్నింగ్‌ఆఫీసర్‌గా వ్యవహరిస్తారన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు, మోసాలు జరగకుండా సి-విజిల్ మొబైల్ యాప్‌ను వినియోగి స్తున్నట్లుగా కలెక్టర్ ప్రకటించారు. ఈ ఫ్రీ యాప్ అన్ని రకాల ఆండ్రాయిడ్ ఫోన్లలో వాడొచ్చని స్పష్టంచేశారు. ఎన్నికల సమయంలోఏవైనా ఉల్లంఘనలు జరుగుతు న్నా, అవకతవకలు జరిగినా ఈ సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొ చ్చని సూచించారు. వెంటనే ఎన్నికల సంఘం ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లోపు స్పందిస్తుందని చెప్పారు.సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల్లో జరిగే అక్రమాల గురించి ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడడం, అభ్యర్థుల దుష్ప్రవర్తన, ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిం చడం వంటి వాటిని పౌరులు గుర్తించినట్లయితే, వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అప్పటికప్పుడే తప్పునకు సంబంధించిన ఫోటోలు లేదా వీడియోలు యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చని, ఎలాంటి గుర్తింపు లేకుండా అనామక వ్యక్తిగా కూడా ఈ యాప్‌లోకి లాగిన్ అవ్వచ్చని అన్నారు.ఎన్నికల్లో మీడియాకీలకపాత్ర పోషిస్తుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ ఏర్పా టు చేయడం జరిగిందని, రాజకీయ ప్రకటనలు సంబంధిత ఎంసీఎంసీ నుండి ముందస్తు



ధవీకరణ పొందిన తదుపరి పబ్లిషింగ్, టెలి కాస్ట్ చేయాలన్నారు. ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణకు కూడా ఎంసిఎంసి నుండి ముందస్తు ధవీకరణ పొందాలన్నారు. సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి నిత్యం పరిశీలిస్తున్నట్లు, దుర్వినియోగం ఉల్లఘించిన వారి పట్ల నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఓలు షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ వాసుచంద్ర, డీపీఆర్ఓ అయ్యుబ్ అలీ, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ తదిత రులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి : ఈఆర్ఓ

ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈఆర్ఓ/ బల్దియా కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అవగాహనపై అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రెటరీ విజయ లక్ష్మి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్‌గౌడ్, హెచ్ఓ రమేష్, టీపీఆర్ఓ రాజేష్ కుమార్, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా స్ఫూర్తితో సమస్యలపై పోరాటం డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-హనుమకొండ

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)జిల్లాకార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా 56వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు.ఉత్తేజం, విప్లవ చైతన్యం, సాహసం, క్రమశిక్షణ, పట్టుదల, తెగింపు, కష్టపడే తత్వం వీటన్నింటినీ కలిపి ఏర్పడే రూపం 'చే గువేరా'. ఆయన భూమిపై జీవించిన కాలం చాలా స్వల్పమే కానీ ప్రపంచ వ్యాప్తంగా యువతకు ఆ పేరు, ఆ రూపం ఒక ప్రేరణ, ఒక స్ఫూర్తి, ఒక మార్గం. ఆయన వైద్య, విద్య అభ్యసించి నప్పటికి మోటార్ సైకిల్ యాత్ర ద్వారా మనుషుల జబ్బులకు మూలంసమాజంలో ఉందని గ్రహించి సమాజ మార్పుకు నడుంబిగించారని క్యాస్ట్రోతో కలిసి క్యూబాను నియంతృత్వపాలన నుండి విముక్తి చేయడానికి కృషి చేశారన్నారు. పేదల, పీడితుల, అణగారిన వర్గాల గొంతుక వినిపించారు. తన జన్మభూమి మీద విప్లవ సాధన కోసం క్యూబా విప్లవ ప్రభుత్వం ఇచ్చిన పెదవులు త్యాగం చేసి, భార్యా పిల్లలను వదిలి బొలివియా వెళ్లి విప్లవ సైన్యాన్ని నిర్మించి బొలివియా విముక్తి పోరాటం నడిపారన్నారు. చేగువేరా బొలివియాలో అమెరికా సామ్రాజ్యవాదానికి, దాని తొత్తు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంతో బెంబేలెత్తి పోయిన అమెరికా సిఐఎను ప్రయోగించి బొలివియా సైన్యం సహకారంతో చే గువేరాను 1967 అక్టోబర్ 9న దారుణంగా హత్య చేసింది. అయినా నేటికీ విప్లవ చిహ్నంగా యువతరం గుండెల్లో నిలిచిపోయి ఉన్నారు. చే గువేరా విప్లవ కెరటం దానికి విరామం ఉండదు, అలసట ఉండదు, ఎగసిపడుతూనే ఉంటుంది. కావున పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం, పోరాడటమే చేగువేరాకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, అనంతగిరి దేవేందర్, లింగాల ప్రణయ్, రాచపూడి యువన్ పాల్గొన్నారు.

రోడ్డుపై మొక్కజొన్న కంకులు ఆరబెడితే చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రోడ్డుపై మొక్కజొన్న కంకులు ఆరబెట్టి ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వాహనచోదకులు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వరంగల్-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మండలంలోని మాల్యా తండా, మూడెత్తుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనగర్ క్రాస్‌రోడ్, దస్‌మెట్ గుట్ట సమీపంలోని మూల మలుపుల వద్ద కొంత మంది రైతులు రోడ్డుపై మొక్కజొన్న కంకులు పోస్తుండడంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారయన్నారు. ప్రతీసారి ఇలాగే పోలీసులు హెచ్చరించిన ఖాతరు చేయకుండా ఇప్పటికీ రోడ్లపై మొక్కజొన్న కంకులు పోస్తున్నారని వాహనదారులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రాత్రికి రాత్రివేళల్లో కనపడక ఎదురెదురుగా వాహనాలు రావడం, ఈ చోటికి రాగానే వాహనాలను నియంత్రణ చేయడానికి ఇబ్బందుల పడుతున్నారని అధికారులు ఇప్పటికైనా సంబంధిత స్పందించి వెంటనే రైతు లకు అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు తోడ్పడాలని పలువురు కోరుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత - ఇద్దరి అరెస్ట్

- **రూ.10 లక్షల గంజాయి స్వాధీనం**

నవతెలంగాణ-డెస్క్

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.10 లక్షల విలువ గల గంజాయిని స్వాధీన పరుచుకున్న సంఘటన సోమవారం కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కాజీపేట పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ పూర్తివివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కాజీపేట పోలీసులు, టాస్కఫోర్స్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు ఒక మహిళ, ఒక పురుషుడు కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో రెండు బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించగా పోలీసులు వారి వద్దకు వెళ్లి అట్టి బ్యాగులను తనిఖీ చేయక వారి వద్ద రెండు బ్యాగులలో 20 గంజాయి ప్యాకెట్లు లభ్యమైనట్టు తెలిపారు. సుమారు గంజాయి 40 కిలోలు వాటి విలువ రూ.10 లక్షలు ఉంటుందన్నారు. నిందితులను విచారించగా అట్టి గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలో కాలు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని మరొకచోటుకు తరలించడానికి నిందితులు టీటుపాలై (40) ఒరిస్సా, రేణు సమాల్ (54) ఒరిస్సాకు చెందిన ఇద్దరుకు రూ.16వేలకు మాట్లాడుకొని ఒరిస్సా నుండి సూరత్‌కు 91145 51255 ఫోన్‌నెంబర్ గల గుర్తుతెలియని వ్యక్తికి అప్పగించడానికి వెళ్తూ, రైలుమారడం కొరకు కాజీపేట



రైల్వే స్టేషన్‌లో దిగి అన్నం తినడానికి కాజీపేట చౌరస్తా వైపు వస్తుండగా వారిని కాజీపేట పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. పంచుల సమక్షంలో గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు టిప్పుపాలై సెల్ ఫోను, రేణుసామల్ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కాజీపేట పోలీసులు టాస్కోర్స్ పోలీసులను అభినందించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో కాజీపేట సిఐ సార్ల రాజు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు అల్లం రాంబాబు, పెండ్యాల దేవేందర్, ఎస్సైలు రవికుమార్, లలిత, హెడ్ కానిస్టేబుల్ వల్యా నాయక్, శ్రీనివాస్, సతీష్ రెడ్డి, రమేష్, వేణు, భాస్కర్, కమలాకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత : ఎంపీపీ

- **సంగెం ఎంపీపీ కందగట్ల కళావతి**

నవతెలంగాణ-సంగెం



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారులకు చేయూత నిస్తూ గ్రామ పంచాయతీలకు క్రీ డా సామగ్రి పంపిణీ చేస్తోం దని ఎంపీపీ కందగట్ల కళా వతి అన్నారు. రూ.58 వేల విలువగల క్రికెట్‌కిట్లు, వాలీబాల్, 38రకాల ఆట వస్తువులు, టీషర్టులను కుంటపల్లిలో సోమవారం యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యవతకు చదువుతో పాటు క్రీడలపై దష్టిసారించాలని చెప్పారు.గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకుని క్రీడలో నైపుణ్యం సాధించాలని అన్నారు.

సర్పంచ్, కార్యదర్శి క్రీడా సామగ్రి సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, సర్పంచ్ కావటి వెంకటయ్య, శ్రీనివాస్, గోపతి రాజు, భూసాని మొగిలి, దానం స్వామి, మొగిలి,చిర్ర ఆనంద్, యువత పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన గ్రంథపాఠలకు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ నందు ఇటీవల విడుదల అయినా, టిఎస్ఎస్‌పి, ఎస్సై, కానిస్టేబుల్స్ వివిధశాఖలో ఉద్యోగాలు సాధించిన 50మంది గ్రంథపాఠకులకు జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రటరీ శశిజా దేవి, గ్రేడ్-1 ఆఫీసర్ కరుణకుమరి, గ్రేడ్-2 మాల్సుర్, పురుషోత్తంరాజ్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కుమారస్వామి, రాజేష్, గ్రంథాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన సీఎంఓ రాధ

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను హనుమకొండ జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ (సిఎంఓ), ఐఈడి కోఆర్డినేటర్ రాధ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యా బోధనాభ్యసన ప్రక్రియపై పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ వేలేరు హెచ్ఎం జి.రాజన్న, లీలాబాయి, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, ఐఈ ఆర్పీలు స్నేహలత, తిరుపతి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

- ఖాళీ ప్లేట్లతో కలెక్టరేట్ ముందు ధర్నా



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వంశ్రమదోపిడి చేస్తుందని సీఐటీయూజిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణిలు అన్నారు. గత 12 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తా ఉంటే పరిష్కరించకపోవడంతో ఖాళీ ప్లేట్లతో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 మార్చి 15వ ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపైఅదనంగా రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ కార్మికులు పెరిగిన జీతం 2022 మార్చి నుండి ఇంతవరకు ఇవ్వాలి. పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదు. దీనితోకార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి చెల్లించాలని, పెండింగ్‌బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసి పెట్టిన వారికి బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పులపాలవడంతో తెచ్చిన అప్పుల వడ్డీలు పెరిగిపోయాయి. ఇప్పుడున్న మెనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని పైగా కొత్త మెనుమిక్స్ వెజిటబుల్ కర్రీ, వెజిటబుల్ బిర్యానీ, ప్రతి ఉదయం టిఫిన్, వారానికి 3కోడుగ్రుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెనూ టిఫిన్ పెట్టడం సాధ్యం కాదని కొత్తమెనూకి అదనపుబడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలన్నారు. మధ్యాహ్నభోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛందసంస్థలకు ఇవ్వరాదాని, అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని, కార్మికులు గుర్తింపు కార్డులు ఈఎస్ఐ, పీఫ్, ప్రమాద బీమాసౌకర్యం కల్పించాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, పంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ బట్టలయూనిఫామ్ ఇవ్వాలని, సామాజికభద్రత కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి డిమాండ్లను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని లేనియెడల ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతిరెడ్డి సమ్మక్క, ఎస్.రజిత, నాయకులు రాధా, శాంతా, సంధ్య, సక్కుబాయి, అరుణ, సుశీల, ప్రేమలత, సంధ్యా, రాజ్యలక్ష్మి, అనిత, కరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల పంపిణీలో అధికారుల ఇష్టారాజ్యం

- డ్రా తీయకుండానే యూనిట్లు అందజేసేందుకు యత్నం
- పశువైద్యశాల ముందు గొల్ల కురుమల సంఘం ధర్నా

నవతెలంగాణ-శాయంపేట



రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమ కులస్తులకు జీవనోపాధి కల్పించేందుకు సబ్సిడీ గొర్రెలను అందజేస్తోంది. క్షేత్ర స్థాయిలో అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనుకూలమైన వారికి యూనిట్లు అప్పగించే ప్రయత్నం చేస్తుండడంతో, విషయం తెలుసుకున్న గొల్ల కురుమ సంఘం నాయకులు సోమవారం పశువైద్యశాల ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పెద్దకోడపాకలో బీరప్ప సంఘంలో 59 మంది గొల్లకురుమలు ఉండగా, 12సబ్సిడీ గొర్రెల యూనిట్లు మంజురయ్యాయి. ఆ సంఘానికి చైర్మన్ లేకపోవడంతో వైస్ చైర్మన్, డైరెక్టర్లు కలిసి పాతపద్ధతి ప్రకారం డ్రాతీయకుండానే అధికారులతో కలిసి 12 యూనిట్లకు ఎంపికచేసి, గొర్రెల ఎంపికకు వెళ్లడంతో విషయం తెలుసుకున్న కురుమ సంఘం సభ్యులు సవ్వాసి బీరయ్య, అమ్మ సురేష్, అన్న అశోక్, నంద రాజ్‌కుమార్, జంపాల్, చిట్టిరమేష్, బుట్టి రాజయ్య, అమ్మ ధర్మయ్య, రాజు సోమవారం పశు వైద్యశాలకు చేరుకొని డాక్టర్ సునీల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పద్ధతిలో డ్రా తీయకుండా యూనిట్లకు సభ్యులను ఎంపిక ఏలా చేశారని ప్రశ్నించారు. పశు వైద్యశాల ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఈ విషయాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పాత పద్ధతి ప్రకారం డ్రా తీసి యూనిట్లు అందజేయాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-దామెర

సోమవారము పరకాల నియోజకవర్గంలోని పరకాలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు వస్తున్న సందర్భంగా దామర కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో దామెర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల ఇంద్ర ,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజ కొమురయ్య, సదరం లింగయ్యలను ముందస్తు అరెస్టు చేసినారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముందస్తు పోలీసులు అరెస్ట్ చేసిన పరకాలలో కాంగ్రెస్ గెలుపు ఆధ్యయమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారిని పోలీసులు అరెస్టు చేసిన ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-వేలేరు

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు సోమవారం వేలేరు మండలం లోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలను మండల అధ్యక్షులు కత్తి సంపత్ ఆధ్వర్యంలో వివరించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, గాజుల రజని, జుర్రు సంపత్, వేలేరు ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్, రమ, స్వరూప, పిన్నింటి తిరుపతి రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచ్ చిన్నబాబు, బైరి అనిల్, అత్తెన రాజేందర్, ముఖ్యనాయకులు, యువజన నాయకులు, కార్మికులు, కర్షకులు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటి సెల్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో అమల్లోకి ఎన్నికల కోడ్

- ఎన్నికల అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాలలో జరిగే ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారని,ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో జాయింట్ కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2023 నవంబర్ 3న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని, 10వ తేదీ వరకు నామినేషన్ వేసుకోవచ్చు అని, 13న దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తారని, 15వ తారీఖున ఉపసంహరణ, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించబడతాయని, డిసెంబర్ 3న కౌంటింగ్ ప్రక్రియ చేపడతారన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పరకాలలో 239 పోలింగ్ స్టేషన్లో, వరంగల్ పశ్చిమ 244 మొత్తం 483 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. ఇందులో పరకాలలో 45, ఆత్మకూరులో 32, దామెర 24, నడికుడ 31,గీసుకొండ (వరంగల్ డిస్ట్రిక్ట్) 52, సంఘం వరంగల్ డిస్ట్రిక్ట్ 44, ఖిలా వరంగల్ 11 పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ పరిధిలో హనుమకొండ మండల పరిధిలో 178, కాజీపేట మండల పరిధిలో 53, వరంగల్ (తూర్పు) వరంగల్ డిస్టిక్ పరిధిలో 13, మొత్తం 244 ఉన్నాయన్నారు. మొత్తం జనరల్ ఓటర్లు 494179, ఎన్నారై ఓటర్లు 86, సర్వీస్ ఓటర్లు 221 ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు 23 మంది జిల్లా నోడల్ ఆఫీసర్లను, 57 మంది సెక్టార్‌ఆఫీసర్లను, డిస్టిక్ ఇంటెలిజెన్సీ కమిటీ పరిధిలో 12మంది జిల్లా స్థాయి అధికారులు నియమించినట్టు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో 12 మంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ టీమ్స్, 18 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్,18 స్టాటిస్టిక్స్ సర్వేలెన్సీ టీమ్స్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) కమిటీలను ఏర్పాటు చేశామని, ఆరుగురు సభ్యులతో కూడిన మీడియా మానిటరింగ్ ఇందులో ప్రధానంగా పెయిడ్ న్యూస్ చెకింగ్, వెరిఫైయింగ్ అడ్వర్టైజ్మెంట్స్ పరిశీలిస్తారన్నారు. అదే విధంగా ఎన్నికల ఖర్చులకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. డిస్టిక్ కో-ఆపరేటివ్ ఆఫీసర్, హనుమకొండ మీడియా సెంటర్ జిల్లాపౌరసంబంధాల అధికారి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమా నిబంధనలు సోమవారం నుండే అమల్లోకి వస్తాయన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల నియమ నిబంధనల గురించి విస్తృత ప్రచారం చేయుటకు ఇంప్లిమెంటేషన్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో మూడు కమిటీలను 24 గంటలు, 48గంటలు, 72 గంటల్లో చేపట్టాల్సిన విధానాలు ముఖ్యంగా 24 గంటల్లో బ్యానర్స్, 48 గంటల్లో పబ్లిక్ ప్రాపర్టీ, 72గంటల్లో ప్రైవేట్ ప్రాపర్టీలో ఉన్న అడ్వర్టైజ్మెంట్స్ లను పరిశీలించడం జరుగుతుందన్నారు, హెల్ప్ లైన్ కోసం 1950 ఏర్పాటు చేశామన్నారు. క్రిటికల్ పోలీస్ స్టేషన్లో 55 ఉన్నట్లు పోలీసులు,ఇంటెలిజెన్సీ వారి ఆధారంగా నిర్ధారించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రూ.50 వేల వరకు రసీదుతో తీసుకుపోవచ్చునని రూ.10లక్షలు వరకు మానిటరింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ కోసం పీడబ్ల్యుడి పోలింగ్‌స్టేషన్లు, యూత్ పోలీస్ స్టేషన్లు, ఉమెన్ పోలింగ్ స్టేషనులను మూడు కేటగిరీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తానికి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

పేదలపెన్నిధి సీఎం కేసీఆర్ : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.సోమవారం లస్కర్ బజార్ లోని బీసీ స్టడీ సర్కిల్ నందు బీసీ, మైనార్టీ బంధు చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. బీసీ బంధు 250మంది లబ్దిదారులకు, 80మంది మైనారిటీ బంధు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్‌సర్కార్ పేదల పక్షపాతి అని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఏనాడు పేద ప్రజల గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాతే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

నాడు ఇక్కట్లు నేడు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు....

ఉమ్మడి రాష్ట్రంలో పింఛన్ల కోసం ప్రజలు ఇక్కట్లు పడేవారని, కానీ పదేండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో అర్హులకు నేరుగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో 200 ఉన్న పెన్షన్ నేడు తెలంగాణ రాష్ట్రంలో 2000 పెంచుకోవడం జరిగిందని అన్నారు. దివ్యాంగులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రాల్లోనూ రూ.2వేల పింఛన్ లేదని అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, అంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని తెలిపారు.

ఒకవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి

తెలంగాణలో ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వ్యవసాయ రంగంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో కాలేశ్వరం పాలమూరు రంగారెడ్డి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయ అధికారుల నియామకం ఇలా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. తెలంగాణలో వెయ్యికి పైగా సంక్షేమ కార్యక్రమాల అమలవుతున్నారని అన్నారు.

తెలంగాణ వచ్చాకే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివద్ధి జరిగింది అని అన్నారు. వేల కోట్ల నిధులతో 9 ఏళ్ల కాలంలో నగర వ్యాప్తంగా సీసీరోడ్లు డ్రైన్లు, అనేక మౌలిక వసతుల కల్పన కృషి చేయడం జరిగిందని తెలిపారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి తోడుగా ఉండడం జరిగిందని వివరించారు. అనంతరం లబ్దిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మైనార్టీ ఈడి శ్రీనివాస్, బీసీ ఈడి రాంరెడ్డి, లబ్దిదారులు, కార్పొరేటర్లు, వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వ ధర్మం, రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-హన్మకొండ



సనాతన ధర్మంలో సమానత్వం లేదని సాటిమనిషిని మనిషిగా చూడని ఆధిపత్య అశాస్త్రీయ సంస్కృతి ఉందని సమానత్వ ధర్మం రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించటం నేటితరం కర్తవ్యం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు సోమవారం హనుమకొండ నక్కలగుట్ట హరిత కాకతీయ హోటల్లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ 25 వసంతాల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సనాతన ధర్మమా రాజ్యాంగ ధర్మమా అనే అంశంపై సెమినార్ నిర్వహించారు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షత వహించిన ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ,స్కైలాబ్‌బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సనాతన ధర్మం అశాస్త్రీయమైనదని రాజ్యాంగ ధర్మమే సర్వోన్నతమైనదని వారు అన్నారు. సనాతన ధర్మమా ? రాజ్యాంగ ధర్మమా ? ఈ దేశానికి ఏ ధర్మం అవసరం అనేది ప్రతీ ఒక్కరు చర్చించాలన్నారు తమిళనాడులో ఆ రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం డెంగ్యూ, మలేరియా లాంటి జబ్బులతో సమానం అని ఆ జబ్బులని ఏలాగైతే వదిలించుకుంటామో ఈ సనాతన అధర్మాన్ని కూడా ఈ దేశం నుంచి వదిలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరమహంస స్వామి సన్యాసి సనాతన ధర్మం మీద వ్యాఖ్యానించిన ఉదయనిధి స్టాలిన్ తలనరుక్కొని తల పట్టుకొచ్చినటువంటి వాళ్లకి రూ.10 కోట్లు ఇస్తామని సుఫారీ ప్రకటించడం విచారకరం అతనిని తక్షణమే అరెస్ట్ చేసి జైలులో ఎందుకు పెట్టలేదన్నారు. సనాతన ధర్మం గురించి రోజు వల్లించేటువంటి వాళ్ళు కూడా ఆ ధర్మాన్ని పాటించడం అసాధ్యమన్నారు ఆ ధర్మాన్ని పాటిస్తే ఈ దేశం అధోగతి పాలవుతుందని ఆధునిక యుగం వైపు దేశం ముందుకు సాగాలంటే రాజ్యాంగ ధర్మం కావాలన్నారు. మనుషులు రాజ్యాంగ ధర్మానికి కట్టుబడి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ ప్రజల మనోభావాలను అడ్డంపెట్టుకొని అధికారం చేలాయిస్తుందన్నారు దళితులు మహిళలను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తుందన్నారు. కేవీపీఎస్ గత 25 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో దళితుల పక్షాన పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. ఎస్సి, ఎస్టీ కమీషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, 1235 జీవ ప్రకారంగా దళితులకు రెండెకరాల స్మశాన భూమి కోసం , 342 జీవో ప్రకారంగా విద్యుత్ దళితుల ఇండ్లకు 100 యూనిట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, సింగారపు రవి ప్రసాద్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ జాతీయ నాయకుడు కొమ్ముల బాబు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు కోరిక ఈశ్వర్ సింగ్‌నాయక్, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, జిల్లా నాయకుడు రామచందర్, ఎంఆర్పిఎస్ జిల్లా కా అధ్యక్షులు గద్దల సుకుమార్, సిఐటియు జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, ఆలకుంట్ల యాకయ్య, మల్లయ్య ఐద్వా జిల్లా నాయకురాలు శ్వేత డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నోముల కిషోర్, డి.తిరుపతి, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలకొండ శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు కనకం కావ్యశ్రీ, ఆర్షం రాంకి, గద్దం అశోక్ , మామిడి రమేష్, రేణికుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు పారిపోవాలి : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-డెస్క్



రాష్ట్రం ఏర్పడ్డాక ఎంతోఘనమైన అభివృద్ధి జరుగతుందని నియోజకవర్గ పట్టణ కేంద్రంలో ఎంతో అభివద్ధి జరుగుతుంటే ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు బెదిరిపోయి పారిపోవాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని నూతన మున్సిపాలిటీ భవన కార్యాలయం ,రెవెన్యూ డివిజన్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, మిషన్ భగీరథ పవర్ ప్రజెంటేషన్, కుట్టు మిషన్ల పంపిణీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు గృహలక్ష్మీ ప్రొసీ డింగ్ పత్రాలతో పాటు బీసీబంధు, కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు పాల్గొన్నారు. స్థానిక ము న్సిపాలిటీ పాలకవర్గం నూతన భవన కార్యాల యం లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మెమొంటోతో ఘనం గా సత్కరించారు. మండలంలోని కామరె డ్డిపల్లి గ్రామంలో రూ. 15 లక్షల తో సిసిరోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో మహిళ ల అభివృద్ధి కోసం నూతన మహిళ భవనాలను నిర్మించి వారి అభివృద్ధికి ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందుంటుందన్నారు. అదేవిధంగా పోచారం గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.4.40 కోట్లు, మహిళా భవనం కోసం రూ. 13 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు సైడ్ కాలువ నిర్మాణం కోసం రూ.50 లక్షల కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబానికి అరెస్టులు చేయకుండా పర్యటించే దమ్ముందా

- ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కమాపురం రమేష్

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో తుగ్లక్ నియంతత్వ పాలన నడుస్తుందని ముందస్తు అరెస్టులు చేయకుండా కేసీఆర్, కేటీర్ కల్వకుంట్ల కుటుంబానికి జిల్లాలో పర్యటించే దమ్ముందా ? అంటూ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ సవాల్ విసిరారు. విద్యార్థి నాయకులను,వివిధ పార్టీల,ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ పరకాల పట్టణ కేంద్రంలో పలు అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా అర్ధరాత్రి నుంచే పోలీసులు కాంగ్రెస్, బిజెపి నేతలను ఎక్కడ అడ్డుకుంటారో అని ముందస్తు అరెస్టులు చేసారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాలు వాసు, బీజేపీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓటీసీ చైర్మన్ చిమ్మటి దేవరాజు, నియోజకవర్గ ఓబిసి కన్వీనర్ బయ్య తిరుపతి తోపాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చర్యలు పిరికిపందల చర్యగా మండిపడ్డారు. ఎన్ని నిర్బంధాలు చేసి అక్రమ కేసులు పెట్టిన రాబోయే ఎన్నికల్లో హామీలను అమలు చేయని బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వస్తుందని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రేవూరి జైపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్,కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు, బూర రాజేందర్, యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, అలువాల రవి, తుందుర్తి రవీందర్, మోరే బాలకష్ణ,లొకాట రాజు, కుక్కల రఘు తదితరులు ఉన్నారు.

మట్టి మాఫియా నుండి రక్షణ కల్పించండి

నవతెలంగాణ-ధర్మసాగర్

మట్టి మాఫియా నుండి రక్షణ కల్పించాలని మలకపల్లి గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి రాహుల్ తేజ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న కట్క్యారి సుధాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల ప్రకారం మల్లకపల్లి గ్రామానికి చెందిన కట్క్యారి సుధాకర్ సర్వే నంబర్ 246లో వారి సొంత భూమిలో గ్రానైట్ క్వారీ నిర్వహిస్తూ,దాని ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 244 లో గల మాకు సంబంధించిన మా వ్యవసాయ భూమిలో రాత్రికి రాత్రి దొంగతనంగా మట్టిని తీస్తూ ఇదేంటండి ప్రశ్నిస్తే, దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈవిషయంలో శనివారం రాత్రి ఇలాగే అక్రమంగా తరలిస్తుండగా 100కు డయల్ చేయగా హుటాహుటిన సంఘ టన స్థలాన్ని చేరుకున్న పోలీసులు రేడ్ హ్యాండెడ్ గా అక్కడున్న 7 లారీ తిప్ప ర్లను, 1 జెసిబిని పట్టుకొని ఎందుకు సంబంధించిన డ్రైవర్ల ఓనర్ల ను నిర్వ హించడం జరిగిందని తెలిపారు. ఇదే క్రమంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా నేడు సంఘటన స్థలాన్ని చేరుకొని వాటిపై అంజనమ్మ నిర్వహించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మా భూమిలో అస్తవ్యస్తంగా మట్టిని తీస్తూ మాకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ, మా మనోభావాలను దెబ్బతీస్తున్న వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా మాకు మా కుటుంబాలకు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
మంగళవారం | అక్టోబర్ 10, 2023 | www.navatelangana.com

రాష్ట్ర సాధనలో విద్యార్థులదే కీలక పాత్ర : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులే కీలక పాత్ర పోషించారని, విద్యార్థి, యువతకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించి తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఏకశిల డిగ్రీ కళాశాలలో ఆ యూనియన్ కమిటీని ఏర్పాటు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కీర్తి ప్రియ, వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్‌గా రాజేశ్వరి, మహేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనిజ, లింగానాయక్, కార్యదర్శిగా కార్తీక్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం మండల అధ్యక్షులు ధీరఝ్, జనగామ టౌన్ అధ్యక్షులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు సమితి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర రైతుబంధు సమితి ప్రధాన కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌గా ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, లింగాలగణపురం కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, మండల టీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు బస్వగని శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం గండి మంగమ్మ యాదగిరి, ఏంసి డైరెక్టర్ గువ్వల రవి, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, నెల్లుట్ల గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, టిఆర్ఎస్వీ మండల ప్రెసిడెంట్ అధ్యక్షులు చంద్రశేఖర్, నల్ల సుధీర్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పానాది రహదారితో ఇబ్బందులు

- తాగునీటికి ఇబ్బందులు
- గోప్య తండావాసుల ఆందోళన

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



గత కొన్ని సంవత్సరాల నుండి మా తండాల రాజ్య పరిపాలన మాకే కావాలని గిరిజన వాసుల ఆందోళన ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అయినను గిరిజన గూడాలలో మౌలిక వసతుల పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నరసింగాపూర్ తండా గ్రామపంచాయతీలోని ఆవాస ప్రాంతమైన గోప్య తండాలో మంచినీటి సౌకర్యం లేదని తండా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన మంచినీటి బోరు చెడిపోయి చాలా కాలం అయిందని, అట్టి బోరు మరమ్మతు విషయం పట్టించుకున్న నాథుడు లేడని స్థానిక ప్రజలు అంటున్నారు. మంచినీటి కొరకు చుట్టూ పొలాల వద్ద ఉన్న బోర్ల నుండి పొలం గట్ల వెంట పోయి మంచినీళ్లు తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. గూడూరు నుండి ముడుసు గడ్డ తండాకు పోయే దారి నుండి లోపలకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం పానాది బాట ఉంటుందని వర్షం పడితే నీటితో గుంతల మయమై బైకులు వెళ్ళుటకు, నడిచిపోవుటకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. తండా నుండి బయట ప్రపంచానికి ఎటు పోవాలన్న ఈ దారే గత్యంతరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మంచినీటి సమస్య, రహదారి ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.

పొలం బోర్ల నుంచి నీరు తెచ్చుకుంటున్నాం :

భూక్య అమ్మి, గోపియా తండా నివాసి



మంచినీటి బోరు చెడిపోయి చాలా కాలమైంది. అధికారులు పట్టించుకోవడం లేదు. మంచినీళ్ల కొరకు పొలం గట్ల వెంట పోతుంటే జారి క్రింద పడ్డ సందర్భాలు ఉన్నాయి. కొన్ని కొన్ని సందర్భాలలో నీరు దాసులాంటి పాములు కూడా తారస పడుతున్నాయి. ఇంత ప్రమాదకరంగా ఉన్నను మంచినీటి అవసరం దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో గట్ల వెంట పోయి మంచి నీరు తెచ్చుకుంటున్నాం.

పానాది బాటతో నరకం అనుభవిస్తున్నాం :

సభావత్ నగేష్, గోపియా తండా నివాసి



ముడుసు గడ్డ తండా రోడ్డు నుండి మాకు దాదాపు రెండు కిలోమీటర్లు పానాది ఉంటుంది. రాత్రి అయినా పగలైనా ఆ దారి గుండా వెళ్ళవలసిందే. పానది గుండా వర్షం పడినప్పుడు ట్రాక్టర్లు, ఎడ్లబడులు పోవడం వల్ల అనేక గుంతలు ఏర్పడి కనీసం నడిచిపోవుట కూడా ఇబ్బందిగా ఉంది. అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం రావాలన్నా రాలేక నరకం అనుభవిస్తున్నాం. కనీసం బైకు మీద వెళ్దాం అన్నా చీకట్లో తప్పిపోయి పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు వెంటనే రహదారి నిర్మాణం పూర్తి చేయాలి.

మిషన్ భగీరథ నీరు వస్తున్నాయి :

బి.శ్రీనివాస్ నర్సింగాపూర్ తండా సర్పంచ్

మంచినీటి బోరు చెడిపోయి కొంతకాలం అయింది. తండాకు మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిషన్ భగీరథ నీరు త్రాగుటకు అందర్నీ ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కొంతకాలంగా ఆగుతున్నాం. గోపియా తండాకు రోడ్డు మంజూరు అయింది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు మొదలు కాలేదు. త్వరలోనే రోడ్డు మరమ్మతు పనులు మొదలు పెడతాం.

సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం

- పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ ప్రజల ఆకాంక్షను అమరవీరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని తెలంగాణ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ టిటిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రాగన్న, జిల్లా అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ హాజరయ్యారు. నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో నేలపోగుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 40 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. గుగ్గిల్ల కొంరయ్య, నోముల సత్తయ్య, సముద్రాల అబ్బయ్య, మైల సాయిలు, ఆకుల చందు గౌడ్, గుగ్గిల్ల మల్లయ్య, సులుగూరి యాదగిరి, మరాటి అబ్బులు, షబ్బీర్, పాషా, జనగామ అబ్బాయిలు, సిద్దిని యాదయ్య, మల్యాల రాములు, పన్నీరు నరసింహులు, గుగ్గిల రమేష్, రుద్రాక్షల అబ్బసాయిలు, తూర్పాటి ఆంజనేయులు, కడకంచి నర్సింలు, తూర్పాటి ఉప్పలయ్య, గుగ్గిళ్ళ కృష్ణ,రుద్రాక్షల శ్రీను, రుద్రాక్షల సుధాకర్, రుద్రాక్షల ప్రభాకర్,కడకంచి కృష్ణ,నూనె బచ్చయ్య, తూర్పాటి కృష్ణ వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేలపోగుల ప్రజాప్రతినిధులు లింగాలగణపురం ఎంపిటిసి కేమిడీ బిక్షపతి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బర్ల కుమార్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి బెజ్జం ఆంజనేయులు, ఓబిసిసిఎల్ సభ్యులు జోగురాజు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం స్ఫూర్తితో బహుజన రాజ్యస్థాపన

నవతెలంగాణ-పాలకుర్తి

కాన్షీరామ్ స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనకు బహుజనులందరూ ఐక్యం కావాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్యులు సోమారపు ఉపేందర్, రాపాక శ్రీశైలం పిలుపు నిచ్చారు. కాన్సిరాం 17వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో బీఎస్పీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాన్సీరామ్ ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీలను ఐక్యం చేసేందుకు ప్రజలను చైతన్యం చేశాడన్నారు. అనంతరం హైదరాబాదులో జరిగే కాన్సీరామ్ వర్ధంతి వేడుకలకు పాలకుర్తి నుండి బిఎస్పి శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సింగార రవీందర్, పడమటింటి భాస్కర్, చిలుముల్ల కృష్ణ, ఈదునూరి ప్రసాద్, తొర్రూర్ మండల మహిళా కన్వీనర్ రాజేశ్వరి, పాలకుర్తి మండల అధ్యక్షులు చేరిపెల్లి కుమార్,పెద్దవంగర మండల అధ్యక్షులు రాంపాక కిరణ్,దేవరుప్పుల మండల ఉపాధ్యక్షులు చింత ప్రసాద్, రాయపర్తి మండలం సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి : శివరాజు

నవతెలంగాణ-నర్మెట్ట

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నర్మెట్ట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రామిని శివరాజు అన్నారు. సోమవారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో 40 లక్షల సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ శివరాజు మాట్లడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సిడిఎఫ్ నిధుల నుండి 20 లక్షలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నిధుల నుండి 20 లక్షల రూపాయలతో మచ్చు పహాడ్‌లో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్మును పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, వార్డు సభ్యులు వేల్పుల రాజు, మామిడాల వెంకటయ్య, కాసు కనకయ్య, బీఆర్ఎస్ నర్మెట మండల సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బైరగోని రాజు, మాజీ వార్డు మెంబర్ జడల వెంకటయ్య, సతీష్, బీఆర్ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బావండ్ల రాజు, లింగాల కనక స్వామి, భాస్కుల రాజ్ కుమార్, లింగాల రమేష్, నాగపురి రాజు, బొట్టు నగేష్, గొల్లపల్లి చిన్న కుమారస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఎన్నికల నియమావళి అమలు

- జిల్లాలో 861 పోలింగ్‌స్టేషన్‌లలో 407 సమస్యాత్మకం
- జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేయడంతో జిల్లా వ్యాప్తంగా నేటి నుండే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందని, జిల్లాలోని 861 పోలింగ్ స్టేషన్‌లలో 407 సమస్యాత్మకమైనవిగా గుర్తించామని, ఆయా పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ రోజు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌ను ప్రారంభించిన ఆయన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3న నోటిఫికేషన్ విడుదలవుతుందని, 10 నవంబర్ వరకు నామినేషన్‌లను స్వీకరిస్తారని, 13న స్క్రూటినీ నిర్వహిస్తారని, 15న ఉపసంహరణకు చివరి తేదీ అని వివరించారు. నవంబర్ 30 ఎన్నికలు నిర్వహిస్తారని, జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు అక్కడి ఆర్‌డిఓలు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని, పాలకుర్తికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని చెప్పారు. జిల్లాలో మొత్తం 7,16,320 మంది ఓటర్లున్నారని, వీరిలో 3,58,787 మహిళలు కాగా మిగతా వారు పురుష ఓటర్లని, 19 మంది తృతీయ జెండర్ ఓటర్లున్నారని, జిల్లా వ్యాప్తంగా 861 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 పని చేసేలా 1950 టోల్ ఫ్రీ నంబరుతో కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నట్లు, మీడియాకు సంబంధించిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 3 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే చెక్‌పోస్టులు నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి పని చేస్తాయని, నామినేషన్ వేసిన రోజు నుండి అభ్యర్థి తమ ఖర్చులకు సంబంధించిన వివరాలను అధికారులకు వెల్లడించాలని సూచించారు.

వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు...

జిల్లాలో 14,890 మంది 80 సంవత్సరాలకు పై బడ్డ ఓటర్లున్నారని, 15,923 మంది అంగవైకల్యం ఉన్న ఓటర్లున్నారని, వారు కోరితే ప్రత్యేక ఏర్పాట్లు చేయడమే కాకుండా ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారరు. నియోజకవర్గానికి 5 చొప్పున మొత్తం 15 ప్రత్యేక పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు, ఆయా పోలింగ్ స్టేషన్‌లలో మొత్తం సిబ్బంది మహిళలే ఉంటారని, నియోజకవర్గానికి 1 చొప్పున యువ అధికారులతో పోలింగ్‌స్టేషన్‌ను, ఒక్కో మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జనగామ నియోజకవర్గంలో 164, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 92, పాలకుర్తి నియోజకవర్గంలో 151 పోలింగ్ స్టేషన్‌లను సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు చెప్పారు. 507 పోలింగ్ స్టేషన్‌లలో వెబ్ క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు పని చేస్తాయని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని, ఆర్డీఒలు మురళీకృష్ణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించాలి :

టి.వెంకటేష్ ఏఆర్ఓ, పాలకుర్తి నియోజకవర్గం

పాలకుర్తి రూరల్ : ఎన్నికల నియమ నిబంధనలు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల నియమ, నిబంధనలకు అనుకూలంగా నడుచుకోవాలని సోమవారం పాలకుర్తి నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ టి.వెంకటేష్ తెలిపారు. ఎన్నికల నియమాల ప్రకారం గ్రామాల్లోని గోడలపై రాతలు, ఫ్లెక్సీల ఏర్పాటు రిటర్నింగ్ అధికారి అనుమతి లేకుండా చేయరాదని తెలిపారు. గతంలో గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల గోడలపై రాజకీయ పార్టీలకు చెందిన రాతలను తొలగిస్తామని తెలిపారు. ఇంటి యజమాని అనుమతి లేకుండా వారి ఇంటి గోడల పై రాసిన రాతలు కూడా తొలగిస్తామన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలకు తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి అనుమతి పొందాలని, గతంలో ప్రారంభించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కాలంలో కొత్తగా ప్రభుత్వ పరంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లాంటి కార్యక్రమాలు నిషేధమన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం

- 17 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన : మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో 17 కోట్ల 50 లక్షలతో మంజూరైన 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, రెండు కోట్లతో కాంప్లెక్స్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ రోహిత్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గత పాలకులు ప్రభుత్వ వైద్యాన్ని విస్మరించారని, తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ వైద్యరంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాడని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అధునాతన అంగులతో 50 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించేందుకు కాంప్లెక్స్ భవన నిర్మాణాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంసిహెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ లింగమూర్తి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షుడు వర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మినీ టెక్స్ టైల్ పార్కు భూమి పూజ చేసిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని దానిలో భాగంగానే నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేటీఆర్ సహకారంతో మండల కేంద్రంలో 64 లక్షలతో నిర్మించే మినీటెక్స్‌టైల్ పార్కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం వల్ల చేనేత కార్మికులకు ఉపాధి లభించడమే కాకుండా కొంత నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అడగాలని, 2023 డిసెంబర్ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండలంలోని పాకాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం పూర్తి కావడంతో భవనాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శివలింగయ్యతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రేమలతా రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

- గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-జనగామ

అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమలత రెడ్డిని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీర సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో తేజావత్ గణేష్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గిరిజన ఆశ్రమ బాలుర బాలికల, పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. వార్డెన్లు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడం లేదని, వార్డెన్లు సమయపాలన పాటించడం లేదని, స్థానికంగా ఉండడం లేదన్నారు. జనగామ జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంఘం గతంలో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయంపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమల వార్డెన్‌ను తొలగించకుండా ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. విచారణ జరిపి వార్డెన్ సోమ్లా నాయక్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లుగా తెలిపారు. వార్డెన్ నేను పని చేయలేనని గత నెల 16వ తేదీన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత రెడ్డికి వార్డెన్ సోమ్లా నాయక్ లెటర్ రాసి ఇచ్చినప్పటికీ అనధికారికంగా సోమ్లు నాయక్‌ను వార్డెన్‌గా కొనసాగిస్తూ వారి వద్ద నుండి లక్ష రూపాయలు అక్రమ మార్గంలో తీసుకున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని ఆరోపించారు. ఈ విషయం గిరిజన సంఘం అనేకసార్లు జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పట్టించుకోవడంలేదని, నేటికీ గిరిజన బాలుర హాస్టల్ జనగామకు పూర్తిస్థాయి వార్డెన్ స్థానికంగా ఉండేవారు లేక పోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్, నాయకులు అజ్మీర మల్లేష్, బానోతు బాలు, ప్రవీణ్, అజ్మీర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ ...

విడుదల చేయాలి

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటుకు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-జనగామ

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి యాదగిరి రెడ్డి క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. క్యాంపు కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో గేటు లోనికి వెళ్లేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థులకు తీవ్ర వాగ్వివాదం తోపులాట చోటుచేసుకుంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగం మీద సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని, ఇప్పటికేరూ.5,177 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలను అమలు చేయాలని కోరారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులకు హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వివిధ జిల్లాలలో ముందస్తు అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో ముట్టడికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తరుణ్ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం అప్రజాస్వామికమన్నారు. వెంటనే విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బత్తుల చందు, మోహన్ గుర్రం, శశిధర్, వజ్ర శ్రీకాంత్ వాంగుడోదు హుస్సేన్ శ్రీకాంత్ సాగర్ సూర్య రాజకుమార్ దివ్య అఖిల విద్యార్థులు పాల్గొన్నారు.





స్టేషన్‌ఘన్‌పూర్ : విద్యారంగ సమస్యల్ని పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ విమర్శించారు. ఎస్ఎఫ్ఐ నాయకులతో భయపడి మండల కార్యదర్శి తరుణ్ నాయక్‌ను ముందస్తు అరెస్టు చేయించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. చేతనైతే నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానికఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల ఎదుట ధర్నాకార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవళి, స్పందన, జాను, అరవింద్, అరుణ్ కుమార్, నవీన్ మండల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీడీవో కార్యాలయ ముట్టడి

నవతెలంగాణ-పాలకుర్తి



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఉద్యోగస్తులను ఎంపీడీవో కార్యాలయంలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. స్పందించిన ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సంఘం మండల అధ్యక్షుడు కుక్కల సోమన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 34 రోజుల గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు.గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక అణిచివేత వివక్షతకు గురి చేస్తుందని గ్రామపంచాయతీ సిబ్బంది పట్ల కక్ష సాధింపు ధోరణి సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో దారావత్ శ్రీను, గుండెవేని కుమార్, బాలు, పోగు అయోధ్య, గాదెపాక సుశీల, రాములు, రమేష్, పరంజ్యోతి, కృష్ణ చారి, సంతోష్, నాగరాజు, నరేష్, యాకన్న, అరుణ, శేఖర్, రాము, అజీమా తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలకు ముందడుగు బాలయేసు

నవతెలంగాణ-దేవరుప్పుల

జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయిలో ప్రదర్శిస్తూ అంతర్జాతీయ స్థాయికి చేరువలో బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని కున్సోత్ ఝాన్సీబాయి రూపొందించిన స్పీచ్ టు బ్రెయిల్ టీజింగ్ డివైస్ ఉందని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆనందం వ్యక్తం చేశారు. డిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో సోమవారం మా పాఠశాల ఆర్బిట్ ప్రదర్శించగా జడ్జిలు పాలు ఆసక్తికర అంశాలను ప్రతిపందిచారని గైడ్ టీచర్ మదన్మోహన్ తెలిపారు. ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి జాతీయ స్థాయి గుర్తింపులు బాలయేసు బ్రదర్ జేసురాజు సహకారంతోనే సాధ్యమని విధ్యార్థులు అన్నారు.



అల్పాహార పథకానికి అదనపు బడ్జెట్ కేటాయించాలి

- కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-జనగామ



సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అల్పాహారం పథకానికి అదనపు బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లాకోశాధికారి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 10 రోజులుగా నిరవధిక దీక్ష సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఈ సమ్మెకు ప్రభుత్వం స్పందించక పోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయవలసి వచ్చిందన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న విద్యార్థులు పేద మధ్యతరగతి విద్యార్థులే అని వారికడుపులు నింపుతూ తమ కడుపులు మాడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వడ్డీలకు మిత్తిలకు అప్పులు తెచ్చి వంటలు చేస్తుంటే సంవత్సరాలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. బిల్లులు పెండింగ్‌లో ఉండగా కొత్త మెనూ తీసుక వచ్చి మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చెందంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్యకి వినతిపత్రం అందించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఉన్నా వాటిని పరిస్కారం చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గంధమల్ల అదిలక్ష్మీ, లీల, ఎల్లమ్మ, రాణి, జెబున్నిసా, రాణి, కవిత, ఇందిరా, అంజమ్మ, నజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి అవమానం

- ప్రోటోకాల్ పాటించలేదని ఆవేదన

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా చినముప్పారం నుండి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రారంభించిన శిలాఫలకంలో ఎంపీటీసీ కదిరి జగన్ పేరు లేకపోవడంతో వారు అనుచరులు, అభిమానులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సందర్భంగా ఎంపీటీసీ జగన్ మాట్లాడుతూ కొందరు మా పార్టీ వాళ్లే పనిగట్టుకొని ప్రోటోకాల్ ప్రకారం ఎంపీటీసీ పేరు ఉండాలి కానీ లేకుండా చేశారని నా పేరు ఉండే చోటే నర్సింహులగూడెం ఎంపీటీసీ పేరు ఉండడం దారుణం అన్నారు. ఎవరు అధైర్యపడవద్దని ఇలా చేసిన వారికి సరైన టైంలో సరైన పద్ధతిలో బుద్ధి చెపుతాం అని హెచ్చరించారు.

తండాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన తండాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నారని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీలోని మంగలి తండాలో 5 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, పెద్ద కిష్టాపురం పంచాయతీలోని చంద్రగిరి నుండి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వరకు 94 లక్షల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే హరిప్రియా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను కొనియాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయా పంచాయతీల సర్పంచ్‌లు గంగావత్ రుక్మిణీ, గంగావత్ కుంతీ, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, ఎంపిటీసిలు అజోత్ పరెంగన్, శీలం శెట్టి రమేష్, ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకి రాణి, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, బిఆర్ఎస్ నాయకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎల్.ఉమేష్, పి.రాధాకృష్ణ, బి.మురళి, జి.హరి కిషన్, సురేష్, జి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన

నవతెలంగాణ-గార్ల



మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో 8 ప్రకారం వేతనాలను ఎరియర్స్‌తో సహ చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఖాళీ ప్లేట్‌లను గరిటెలతో కొడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, కొత్త మోనును సవరించి, గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించి, గ్యాస్‌కు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కాటన్ బట్టలు, యూనిఫాం ఇవ్వాలని, వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఆశాలు కండ్లకు నల్ల రిబ్బన్‌లు కట్టుకుని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు ఎస్.నాగరాజు, మధ్యాహ్న భోజన కార్మికులు విజయలక్ష్మి, పద్మ, రమా, రేణుక, సరిత, ఉమా, భారతమ్మ, భూతమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- కేవీపీఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-నరసింహులపేట

మంత్రి కేటీఆర్ తొర్రూర్ పర్యటన నేపథ్యంలో నర్సింహులపేట మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు ప్రభుత్వ పిరికిపంద చర్యగా భావిస్తూ ఇట్టి అక్రమ అరెస్టులను కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతూ దళితులకు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రశ్నించే ప్రజా సంఘ గొంతుకులపై నిర్బంధాన్ని పెంచుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే దళితుల సంక్షేమం కోసం ప్రజాసంఘాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రశ్నించే హక్కు ఉందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు ఇస్తానన్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం యూనిట్లు తగ్గించి దళితుల మధ్య చిచ్చు పెట్టిందన్నారు

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

- సీపీఐ(ఎం) మండలకార్యదర్శి దుండి వీరన్న

నవతెలంగాణ-మరిపెడ



అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేదని సిపిఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. సోమవారం పోలీసులు వారిని తెల్ల వారుజామున అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ నిర్బంధించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూర్ వస్తున్న సందర్భంగా ప్రజా సంఘాల నాయకులను సోమవారం ఉదయం 6 గంటలకు బురహాన్‌పురం గ్రామంలో తన నివాసానికి వచ్చి మరిపెడ ఎస్సై పవన్ కుమార్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కంటి నాయకులు బాణాల రాజన్న గ్రామపంచాయతీ కారోబార్ల అధ్యక్షులు జానిమీయను అరెస్టు చేశారు.

గ్యాస్ డీలర్లపై చర్య తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

అదనపు వసూళ్లకు పాల్పడుతున్న భారత్ గ్యాస్‌డీలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణగంటి మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను తగ్గించి ఉజ్వల యోజన లబ్ధిదారులకు 603 రూపాయలకు, సాధారణ గ్యాస్ వినియోగదారులకు 903 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను తగ్గించినప్పటికీ మానుకోట జిల్లాలలో పలుచోట్ల భారత్ గ్యాస్ డీలర్లు అక్రమ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. దంతాలపల్లి, నరసింహులపేట ఉమ్మడి మండలంలో ఉజ్వల పథకం కింద మంజూరైన లబ్ధిదారుల వద్ద గ్యాస్ సిలిండర్ ధర ఒక్కొక్కరి వద్ద సుమారు 1050 రూపాయలు వసూలు చేస్తూ, సాధారణ గ్యాస్ వినియోగదారుల వద్ద 1250 రూపాయలు వసూలు చేస్తున్న స్థానిక భారత్ గ్యాస్ డీలర్ పై కఠిన చర్యలు తీసుకొని సంబంధిత ఏజెన్సీని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంబంధిత డీలర్ ఇక్కడ ఉన్న అక్రమ అధికారులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై పర్సెంటేజీలు పంచుకుంటున్నారని, సంబంధిత ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఎమ్మార్పీకే గ్యాస్ ధరలు అమ్మకపోతే కలెక్టర్‌కు కంప్లైంట్ చేస్తామని సిపిఎం, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మందుల యాకూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్ రోజా

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూరు రూరల్



పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం చర్ల పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరేటి యాకూబ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అను మాండ్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూనం రోజా ప్రభుదాస్, వారి తనయుడు కాంగ్రెస్ యువజన విభాగం సీనియర్ నాయకులు తునం శ్రావణ్‌లు మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, ఎర్రబెల్లి దయాకర్ రావుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఎన్నికల కోడ్ నిబంధనలో ఫ్లెక్సీలు తొలగింపు

నవతెలంగాణ-గూడూరు



ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో వెలిసిన వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తహసిల్దార్ అశోక్ కుమార్ సోమవారం సాయంత్రం తొలగించారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా ప్రతీ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సిడిఎఫ్ నుండి ఇచ్చిన ఆరు లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను సోమవారం ఉదయం పనులకు ఉపసర్పంచ్ వల్లపు నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్గ కేశవులు, యాకయ్య, వీరాస్వామి, నాగమ్మ, చంద్రమౌళి, రవి, సుగుణ, సుమలతలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల సీడీఎస్ నిధులు మంజూరు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తాళ్లపూసపల్లి గ్రామ గౌడ సంగం సొసైటీకి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సీడీఎఫ్ నిధుల నుండి గౌడ కమ్యూనిటీ హాల్‌కు ఐదు లక్షల రూపాయల మంజూరు చేశారు. ఈ సందర్భంగా రావుల రవిచందర్ రెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు రావుల నవీన్ రెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్ళ పూసపల్లి గౌడ సంఘం, నరేటి సత్తయ్య గౌడ్, సొసైటీ అధ్యక్షులు గొర్రె వెంకన్న గౌడ్, మొగులగాని సుధాకర్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు, యువకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

త్వరలో రైతు బంధు, ఫించన్ పెంపు

- మళ్లీ వచ్చేది కేసీఆరే : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్రంలో రైతు బంధు, ఫించన్ పెంచనున్నామని త్వరలో సీఎం కేసీఆరే స్వయంగాప్రకటిస్తారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. సోమవారం సాయంత్రం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో సింహగర్జన సభ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ రోజే ఎన్నికల కోడ్ వచ్చిందని నవంబర్ 30వ తేదీన శాసన సభ ఎన్నికలు జరగనున్నాయని, ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న జరగనుందని, ఈ రెండు తేదీలలో మూడు, మూడు ఉందని, మూడు, మూడు కలిపితే ఆరు అని మనకు అచ్చొచ్చిన సంఖ్య ఆరు అని మూడవ సారి సీఎం అయ్యేది కేసీఆరే అని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే రేపు ఢిల్లీని శాసించే స్థాయిలో మనముంటామన్నారు. నిత్యం మీకు అందుబాటులో ఉండే దయాకర్‌రావును లక్ష మెజారిటీతో గెలిపిస్తారన్న నమ్మకం ఉందన్నారు. పాలకుర్తిలో రూపాయి వస్తలేవంటా అమెరికా డాలర్లు దిగుతున్నాయంటా దయాకర్‌రావును ఓడించాలని కుట్రలు చేస్తున్నారని, చుట్టపు చూపుగా వచ్చే వారు కావాలా... మీకెప్పుడు అందుబాటులో ఉండే దయాకర్‌రావు కావాలా అడిగారు. డాలర్లు ఇస్తే వద్దనద్దని డాలర్లు తీసుకొని కారుకే ఓటు వేసి మోసాన్ని మోసంతోనే జేయించాలన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా 2 శాతం మాత్రమేనని అయినా 30 శాతం అవార్డులను సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో పంచాయతీరాజ్ మంత్రి దయాకర్‌రావు గెలుచుకున్నారన్నారు. ఇన్ని అవార్డులు గెలుచుకున్న మంత్రి లక్ష మెజారిటీతో గెలవాల్సిందేనన్నారు. 2014కు ముందు గంగదేవిపల్లి ఒక్కటే ఉత్తమ పంచాయతీ ఉండేదని, నేడు దయాకర్‌రావు 100 గంగదేవిపల్లిలాంటి గ్రామాలను తయారు చేశాడన్నారు. మిషన్ భగీరథ పథకం కింద రూ.40వేల కోట్లు ఖర్చు చేసి ఇంటింటికి తాగునీరు ఇచ్చాకే ఓటు అడుగుతామని చెప్పిన మగాడు.. మనగాడు కేసీఆరేనని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు బంధు పథకాన్ని అందించి పెట్టుబడి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆరేనని అన్నారు. 1001 గురుకులాలను పెట్టి ఒక్క విద్యార్థిపై రూ.1.20 లక్షల చొప్పున రూ.8500 కోట్లు ఖర్చుపెట్టి ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బోధన అందిస్తున్నామన్నారు.

మీకు రుణపడి ఉంటా : మంత్రి దయాకర్‌రావు

నలభై ఏండ్ల రాజకీయ జీవితంలో పార్టీలు, ముఖ్యమంత్రులను చూసానని నిజమైన నాయకుడు ఎన్టీఆర్, కేసీఆర్ మాత్రమేనన్నారు. మంత్రిగా పాలకుర్తి నియోజకవర్గాన్ని ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి సహకరించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటానని మంత్రి దయాకర్‌రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. కాంగ్రేస్ మోసకరమైన మాటలను నమ్మవద్దన్నారు. తన నియోజకవర్గంలో సుధాకర్‌రావుకు తప్ప నామినేటెడ్ పదవులు ఎవరికి రాలేదన్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక ప్రతి మండలానికి నామినేటెడ్ పదవి ఇవ్వాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినందున ఎన్నికల అనంతరం నా నియోజకవర్గానికి 5వేల ఇండ్లు, 1000 దళిత బందు మంజూరి చేయాలని కోరారు. ఈ సభలో శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండ ప్రకాష్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీచైర్మెన్‌లు డాక్టర్ సుధీర్‌కుమార్, గండ్ర జ్యోతి, అంగోతు బింధు, ఎంపీలు పసునూరి దయాకర్, మాలోతు కవిత, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, పెద్ద సుదర్శన్‌రెడ్డి, నాయకులు గాంధీనాయక్ పాల్గొన్నారు. సంక్షేమ సభగా జరుపుకోవాలనుకున్న ఈ సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో సింహగర్జన సభగా మార్పు చేశారు. ఎన్నికల కోడ్ వస్తుందని గ్రహించిన మంత్రి దయాకర్‌రావు ఉదయమే పాలకుర్తి 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సభకు ముందు పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించారు.

మోసగాళ్లు కావాలా ... మొనగాళ్లు కావాలా...

పరకాల : సోమవారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పరకాలలో ఎమ్మెల్యే చల్ల ధర్మ రెడ్డిని మళ్ళీ 70 వేల మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌ను సన్మానించారు. మంత్రి వెంట ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనా చారి, బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, భూ పాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, పెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, రాష్ట్ర వికలాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జెడ్పి వైస్‌చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతి రావు, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ షోద అనిత రామకృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో కోతులు లేకుండా చేస్తా...

తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గంలో కోతులు లేకుండా చేస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. సోమవారం స్థానికంగా జరిగిన పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి నివేదిక సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మొదట పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వందలాది వాహనాలతో రెండు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని కోతులు లేకుండా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటికే రైతులకు కోతుల బెడద నుండి ఉపశమనం కల్పించేందుకు మున్సిపల్ అధికారులతో కలిసి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కరోనా సమయంలో నియోజకవర్గంలో తన సొంత డబ్బు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 వేల కుటుంబాలను ఆదుకున్నాని గుర్తు చేశారు. నియోజకవర్గంలో పదవ తరగతి పాసై పది వేల మంది మహిళలు ఉన్నారని, వీరిలో 6000 మందికి మొదటి విడత కుట్టుమిషన్లు శిక్షణ ఇచ్చామని, మిగిలిన వారికి మరో విడతలో శిక్షణ ఇస్తామని తెలిపారు. 22 వేల మంది యువతకు డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించామన్నారు. 200 కోట్ల వ్యయంతో పాలకుర్తి నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రెండు వందల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేశామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి పట్టణాన్ని 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. అంతర్గత సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు, సెంట్రల్ లై టింగ్ సిస్టం సిగ్నల్‌వ్యవస్థ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ట్యాంక్ బండు, యతి రాజారావు పార్కు,తొర్రూరుకు మిగతా ప్రాంతాల నుంచి రోడ్లు, 100 పడకల హాస్పిటల్ ఇలా అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ బిందు శ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ, కేసీఆర్

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



కార్మికుల కష్టంతో నడుస్తున్న ప్రభుత్వాలు వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక పెరుమాల జగన్నాథం భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడారు. సమస్యలు పరిష్కరిం చకుండా సమ్మెలు చేయొద్దని ప్రభుత్వాలు హుకుం జారీ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 12 రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తుంటే కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని దుయ్య పట్టారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్ ప్రభుత్వమే సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మధ్యాహ్న భోజన నిర్వాహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దన్నారు. కార్మికులకు ప్రతి విద్యార్థికి 15 రూపాయల చొప్పున బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లేశం, మల్లయ్య, ధనలక్ష్మి, రాధిక, మౌనిక,యాకమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి


అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో బాధితులు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలానికి చెందిన ఉప్పలయ్య తనకు నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం శివారులో 927 సర్వే నెంబర్ గల 6 గుంటల భూమికి పట్టా చేసి ఇప్పించగలరని కోరారు. చిన్న గూడూరు మండలం గుండం రాజపల్లి గ్రామానికి చెందిన బూర్గుల లక్ష్మి నరసింహులపేట సొసైటీ బ్యాంకులో క్రాప్ లోన్‌ను మాఫీ చేయించగలరని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన బుర్ర ప్రవీణ్ మండల పరిధిలోని సర్వే నెం.350 లో గల 1.28 ఎకరాల భూమి ఫారెస్టు ప్రక్కన గలదని అట్టి భూమికి హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరారు. బయ్యారం మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన బత్తుల రమణ తన పట్టాలో పేరును సరిచేసి ఇవ్వగలరని కోరారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో దాదాపు (220) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ-గార్ల



గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్ లాల్, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఆశాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కరోనా సమయంలో వారికి రావాల్సిన బిల్లులను సైతం ప్రభుత్వం ఇవ్వకపోవడం ప్రభుత్వానికి ఆశాలపై ఉన్న చిత్తశుద్ధిని తెలు పుతుందని విమర్శించారు. 18 ఏండ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో కష్టపడి వై ద్య సేవలు అందిస్తున్న ఆశాలకు నెల సరి కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణ మని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, అధికారులు చర్చలకు పిలిచి డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల అశాల సమస్యలు పరిష్కామయ్యేంత వరకు సమ్మెకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ మండల కన్వీనర్ కం దునూరి శ్రీనివాస్, సీపీఐ, ఎన్‌డి, కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణ గౌడ్, కె.రామకృష్ణ, సుందర్ ఉన్నారు. సమ్మెలో పి.రమాదేవి, ఉమాదేవి, పుష్ప, యం.రమణ, నమ్మి, ఆశా దేవి, విజయలక్ష్మి, సుజాత, కౌసల్య పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే గ్రామాలు తండాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణలో గ్రామాలు తండాలు, గూడాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తెలిపాడు. సోమవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి, నెల్లికుదురు, పార్వతమ్మగూడెం, రావిరాల, బంజర, లక్ష్మీపురం, ఆలేరు వావిలాల రాజ తండా గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడప గడపకు చేరే విధంగా కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. గత పాలకులు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేడు మహబూబాద్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో నిరంతరం ఉండి ప్రజల సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ అధికారం మనదే అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ గ్రామాల సర్పంచులు చింతకుంట్ల యాకయ్య, బీరవెల్లి యాదగిరి రెడ్డి, పరిపాటిరుక్మిణి, ఉబ్బని అనిల్, చిర్రా లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మి నారాయణరెడ్డి, శ్రీవేణి, బొల్లెపల్లి శ్రీనివాస్, అరుణ, రాధిక, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుపొరిపాటు వెంకటరెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అనిల్ గౌడ్,తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు, ఎంపిటిసి వెన్నకుల వాణి,ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,చిర్ర యాకాంతం గౌడ్,ప్రవీణ్,శ్రీరామ్ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులుగొట్టిముక్కుల ఆదిరెడ్డి,బొల్లు మురళి యాదవ్, జెల్లాక వీరయ్య, అక్కర వెంకటాచారి,భూక్య శ్రీను నాయక్, కారం ప్రశాంత్ యాదవ సంఘం మండలాధ్యక్షుడు బొల్లు లింగమూర్తి, మండలం మీడియా ఇన్చార్జి ఎడ్ల మహేష్,సోషల్ మీడియా ఇన్చార్జ్ మట్ట సురేష్ రెడ్డి, నాయకులు పులిరామచంద్రు,హెచ్ అశ్విన్ పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తే ఊరుకోం

- మండల కేంద్రంలో దళితుల రాస్తారోకో

నవతెలంగాణ-నెల్లికుదురు



దళిత బంధు పథకం పేరుతో కొంత మందికి ఇచ్చి కొంత మందికి ఇవ్వకుండా దళితులను ఇక మోసం చేస్తే ఊరుకునేది లేదని మండల కేంద్ర దళితులు మచ్చ పెంటమ్మ, వంగాల నరసమ్మ, హెచ్ సోమ నరసమ్మ, శాంతమ్మ, నరసమ్మ అరుణ, గుంటూరు లక్ష్మి హెచ్చరించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కొంతమంది దళితులకు ఇచ్చి కొంతమందికి ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇస్తే అందరికీ ఇవ్వాలని లేకుంటే బంద్ చయాలని దళిత బంధు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పేద దళితులను గుర్తించి దళిత బంధు అందరికీ వర్తింప చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలమ్మ హెచ్ లక్ష్మి, హెచ్ ప్రమీల, యాకమ్మ, పున్నమ్మ, పుష్ప, హెచ్ యాకయ్య, అయితే ఉపేందర్, మచ్చ ఈశ్వరయ్య, కిరణ్, హెచ్.మల్లేష్, రవి, కృష్ణమూర్తి, రాములు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఖాయం

- రామచంద్రయ్య శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. సోమవారం తొర్రూరులో జరిగిన కేటీఆర్ బహిరంగ సభకు వెళ్లే వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మంత్రి ఎర్రబెల్లిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కాగా మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కేటీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు.



సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అనుచరులకేనా?

- అర్హత కలిగిన పేదలకే సంక్షేమ ఫలాలు అందించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అనుచరులకేనా అని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రశ్నించారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు, అర్హులకు అందని ద్రాక్షలా మారాయన్నారు. సంక్షేమ పథకాలైన దళిత బంధు, గృహ లక్ష్మి పథకం, బీసీలకు ఒక లక్ష రూపాయల రుణం తదితర పథకాలు కేవలం బిఆర్ఎస్ నేతల అనుచరులకు, వత్తాసు పలికే వారికి, భజన చేసే వారికి మాత్రమే కేటాయించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి, గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయాల్సింది పోయి బిఆర్ఎస్ నేతలు ఇచ్చే లిస్టులో పేర్లు ఉన్న వారికే సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ అధికారులు కేవలం ఉత్సాహ విగ్రహాలుగా మారారన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వ అధికారులు సర్వే చేయడం ఎందుకు, కేవలం పేద ప్రజలను మభ్యపెట్టెందుకేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులా లేక బిఆర్ఎస్ పార్టీకి ఏజెంట్లా అని విమర్శించారు.

అర్హులైన పేద ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పథకాలుగా మారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు చొరవచూపి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరి లింగ స్వామి, చొప్పరి శరత్, దల్వాయికిషన్ రావు, ప్రేమ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) డి వేణు గోపాల్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి వేణు గోపాల్ నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 72 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17 రెవెన్యూ, 19 గృహలక్ష్మి, 24 దళితబంధు, 12 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ప్రజావాణి వరకు దరఖాస్తు దారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఓ వెంకయ్య, ఎల్డిఎం రాజ్ కుమార్, డీసీఓ సర్దార్ సింగ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, పశుసంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, బిడబ్ల్యూఓ ప్రేమలత, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించాలి

నవతెలంగాణ-చిట్యాల



విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంగ్రాణాత్మక మూల్యాంకనం-1(ఎస్ఏ-1) చిట్యాల మండలంలోని వివేకానంద హై స్కూల్ వడితల పరీక్ష కేంద్రంను భద్రయ్య పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు భయం లేకుండా సంకోచించకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. పరీక్షలు అయిన వెంటనే మూల్యాంకనం చేయాలని, మార్కులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట పాఠశాల యజమాన్యం సతీష్, శ్రీధర్ ఉపాధ్యాయులు ఉన్నారు.

మెరుగ్గా సమీకృత జిల్లా కలెక్టరేట్ల నిర్మాణం

- ఐటీ ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిలో అగ్రస్థానం
- పరిశ్రమల వృద్ధి, పర్యావరణ సంరక్షణలో దేశానికి ఆదర్శవంతంగా నిలిచాం
- 2.5శాతం జనాభా ఉన్న రాష్ట్రం 30శాతానికి పైగా...
- జాతీయ పంచాయతీ అవార్డులు సాధించాం
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల పురపాలకశాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి







గత 9.5 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం సమగ్ర, సమీకృత, సమతుల్య అభివృ ద్ధి సాధించి దేశానికి ఆదర్శవంతంగా నిలిచిం దని రాష్ట్ర ఐటీ పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం జయశం కర్ భూపాలపల్లి జిల్లాలో రూ.59కోట్ల45 లక్షలతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనం తరం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్‌ను చాంబర్‌లోని కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. జీవిత కాలం మొత్తం తెలంగాణ గురించి తపించిన మహనీ యుడు ఆచార్య జయశంకర్ పేరు మీద ఏర్పాటుచేసిన జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆచార్య జయశంకర్ సేవలు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి జయశంకర్ పేరు పెట్టామని అన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాం తాల ప్రజలు పర్యటించిన సమయంలో మన జిల్లా కలెక్టరేట్లను పరిశీలించి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న సచివాలయాలు, డీజీపీ కార్యాలయాల కంటే మెరుగ్గా మన జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాలను, ఎస్పీ కార్యాలయాలను నిర్మించుకున్నామని అన్నారు . సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. భౌగోళికంగా 11వ స్థానంలో, 12వ స్థానంలో ఉన్న తెలంగాణ దేశ ఆర్థిక వ్యవస్థకు వాటా చెల్లించడంలో నాలుగవ స్థానంలో ఉందని తెలిపారు. 2014 ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే సమయంలో తలసరి ఆదాయంలో తెలంగాణ మొదటి పది స్థానాలలో కూడా లేదని, ప్రస్తుతం దేశంలోనే తలసరి ఆదాయంలో మొదటి స్థానానికి చేరుకుందని అన్నారు. నాడు 68లక్షల మెట్రిక్ టన్ను లు ఉన్న ధాన్యం ఉత్పత్తి నేడు 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పర్యావరణ సంరక్షణ జరుగుతోందన్నారు. 2.5 శాతం జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రం జాతీయ పంచాయతీ అవార్డులలో 30 శాతానికి పైగా అవార్డులు గెలుస్తుందని, అదే సమయంలో పట్టణాలు సైతం అభివద్ధి చెందుతున్నాయని తెలిపారు. 2014 సమయంలో తాగునీటి పరిస్థితి విద్యుత్ కోతలు, సాగునీటి, వ్యవసాయ పరిస్థితి, పెన్షన్లు సంక్షేమ కార్యక్రమాలకు నేడు వచ్చిన మార్పు లను ప్రజలు పరిశీలించాలని కోరారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... గతంలో జిల్లా హెడ్ క్వార్టర్‌కు చేరుకో వాలంటే నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేదని, ప్రతి ఒక్కరూ వరంగల్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. నేడు ఎక్కడినుంచైనా జిల్లా హెడ్ క్వార్టర్‌కు 45 నిమిషాల నుంచి గంట వ్యవధిలో చేరుకోవచ్చని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా చర్యలు తీసు కుంటా మని అన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ ఎస్పీ భవ నాన్ని, 400 రెండు పడక గదుల ఇండ్లు, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర దివ్యాం గుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రాణి సిద్దు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ కల్లపు శోభ రఘుపతిరావు, అదనపు కలెక్టర్ వెంకటే శ్వర్లు అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, ఐజి చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్, ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ ఏఆర్ వి శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, డీఎస్పీలు ఏ రాములు, రామ్మోహన్ రెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ నెంబర్ వన్

నవతెలంగాణ-భూపాలపల్లి



సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకుంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశంలో నెంబర్ వన్‌గా నిలిచిందని మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 37ఎకరాల స్థలంలో రూ. 25.90 కోట్ల వ్యయంతో నిర్మించి న జిల్లా పోలీస్ కార్యాలయంను ప్రారం భించారు. జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్‌కు పుష్పగుచ్చం అందజేసి సీట్లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మంత్రి కేటీఆర్, డిజిపి అంజని కుమార్ తో కలిసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిం చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లా డుతూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ, శాంతి భద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీసులు ముందున్నారని కితాబు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మెరుగైన పోలిసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖకు పోలీసు భవనాలు, వాహనాలు, మ్యాన్ పవర్, వెల్ఫేర్ తదితర సహాయసహకారాలు అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సైబర్ నేరాలను అరికడుతున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని భద్రత రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ... పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా శ్రమిస్తున్నారని, మహిళల భద్రత కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధునాతన జిల్లా పోలీసు కార్యాలయంలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, ఆధునిక సాంకేతిక సాంకేతికతను వినియోగించుకొని కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు.

మోసపోతే... గోసపడతాం : కేటీఆర్

ఆదర్శంగా నిలుస్తున్న భూపాలపల్లి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ భూపాలపల్లి



రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలు అంటూ ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ను నమ్మి మోసపోతే గోసపడతామని మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకత కలెక్టర్ కార్యాలయ ఎస్పీ కార్యాలయం ప్రారంభం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ అనంతరం సుభాష్ కాలనీలోని అంగడి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అధ్యక్షత వహించగా మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలలో ముందుందన్నారు. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి జిల్లా కేంద్రంగా ఆవిర్భవించి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. భూపాలపల్లి గెలుపు తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలకు మలుపు కావాలన్నారు. తనను మూడోసారి అసెంబ్లీకి పంపాలని ఎమ్మెల్సీ మధుసూదనాచారిని కోరారు. వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, పెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ నాయకులు వస్తే తరిమి కొట్టండి

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు

మనకు ఇల్లు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు మన ఇండ్లలోకి వస్తే తరిమి కొట్టాలరని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు 6 గ్యారంటీల కార్యక్రమం చేపట్టారు. తనపై అధికార బీఆర్ ఎస్ నాయకులు కక్ష కట్టి ఓడించాలని డబ్బు సంచులతో బయలుదేరారని ఆరోపించారు. దళిత బందు, బీసీ,మైనార్టీ బందు ఇస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తామన్నారు. టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాం రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గండే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-మంగపేట

ఎవరెన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండలానికి వచ్చిన సీతక్క సమక్షంలో మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు మండవ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. హడా వుడిగా ప్రకటించిన మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ , ఏటూరునాగరంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు ఉత్తర్వులు రాజకీయ ఎత్తుగడలని అన్నారు. ప్రజల పట్ల చిత్త శుద్ధి ఉంటే ములుగును జిల్లా గా ప్రకటించి నప్పుడే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇసుక రీచ్ లు, ఐరన్ క్వారీలు, రియల్ ఎస్టేట్ వంటి ఈ ప్రాంత వనరుల మీద ఉన్న దృష్టి ప్రజల మీద లేదన్నారు. ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్ కోసం అసెంబ్లీలో పదే పదే వినిపించినా అప్పుడు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు హఠాత్తుగా ప్రకటించడం రాజకీయ కుట్ర అన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు.నియోజకవర్గ కోఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ఇస్సార్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా సెక్రటరీలు తుడి భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ... మహిళ పై కేసు : ఎస్సై

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తున్న మహిళపై కేసు నమోదు చేయడంతో పాటు పది లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకున్నట్లు పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. సోమవారం స్తానిక పోలిస్ స్టేషన్‌లో ఆయన వివరాలు తెలిపారు. దుంపెల్లి గూడెం గ్రామంలో గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా అదే గ్రామానికి చెందిన వాగవత్ బంగారమ్మ గుడుంబా కాస్తూ పట్టుబడిందని అన్నారు. ఆమె నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలను తయారుచేసినా విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం ఎఉంటే తమకు అందించాలని అన్నారు. మత్తు పదార్థాల తయారీ విక్రయాలను స్థానిక ప్రజల సహకారంతో అరికట్టేందుకు కృషి చేస్తామని అన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు
- ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి





రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు. 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫొటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని అన్నారు. 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫొటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫొటోలను 72 గంటల్లో తొలగించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2023 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో 80ఏళ్ళ పైబడిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని, దీనికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అక్టోబర్ 30 వరకు వచ్చే నూతన ఓటరు దరఖాస్తులను పరిశీలించాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కరుణాకర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలం, ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంఛార్జి డిఎస్ వెంకన్న లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఆర్డిఓకే సత్యపాల్ రెడ్డి, ఏఈఆర్ఓలు విజయభాస్కర్, రాజ్‌కుమార్, రవీందర్, సంధ్యారాణి, శివకుమార్, రమాదేవి, వీరాస్వామి, రాము, ఎలక్షన్ సూపర్ ఇండెంట్ సమ్మయ్య, డీటీలు విజయ్ కుమార్ అనిస్ ఫాతిమా, ఈడిఎం దేవేందర్ పాల్గొన్నారు.

పేదోడిపై ఆర్థికభారం పడొద్దన్నదే లక్ష్యం : జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-మహాదేవపూర్



పేదోడిపై ఆర్థికబారం పడనీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి సోమవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. పేదల అవసరాలకు అనుగుణంగా పథకాలు,అభివద్ధి పనులు చేస్తోందని గుర్తు చేశారు. ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు బారం కావద్దని మాతా శిశు ఆస్పత్రులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో ఉండేలా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంథని నియోజకవర్గం మారుమూల ప్రాంతమైన మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ కేంద్రం ఏర్పాటుకు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ కృషి చేశారని తెలిపారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో ఎంతో మంది పేదలకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఆర్థికబారం తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీపతి బాపు, డాక్టర్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైర్ ఇంజన్ ఏర్పాటుతో ప్రజల కల నెరవేరింది

- మరికొద్ది నెలల్లో బస్ డిపో

మంజూరుకు కృషి : లక్ష్మీనర్సింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



చాలా సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ప్రజల కల నెరవేరిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఫైరింజన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని 6 మండలాలకు ఫైర్ స్టేషన్ ఎంతో అవసరం ఉందని అనేకమార్లు ప్రభుత్వాలను అడిగామని, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా ఈ ఫైర్ స్టేషన్ మంజూరైనట్టు తెలిపారు. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే 101కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం భూపాలపల్లిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని లక్ష్మీనర్సింహరావు, బీఆర్ఎస్ నాయకులు తాడూరి రఘు తదితరులు సన్మానించారు. మరో నాలుగు నెలలో ఏటూరునాగారానికి ఆర్టీసీ బస్సు డిపో కూడా ఇస్తానని శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. క్రాస్ రోడ్ ప్రాంతంలో ఫైర్ ఇంజన్ కార్యాలయాన్ని ఫైర్ స్టేషన్ సంస్థ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ పరిశీలించారు. ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఎంపీటీసీలు కోట నర్సింహులు, కుమ్మరి స్వప్న, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ప్రదీప్‌రావు, వలిబాబు, కూనూరు మహేష్, ధన్నపునేని కిరణ్, బాస పుల్లయ్య, తాడూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములకు పట్టాలివ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ములుగు



గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యా లయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. తుమ్మల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వెంకటాపురం మండలం తిప్పాపురం, కలిపాక, పెంక వాగు గ్రామాలకు చెందిన 30 మంది గిరిజనులు సర్వేనెంబర్ 12 బై 53, 13 / 53 ప్రభుత్వ భూమిలో దాదాపు 50 సంవత్సరాల నుండి కాస్తులో ఉన్నారని అన్నారు. అధికారులు 7సార్లు సర్వే నిర్వహించి కొంతమందికి పట్టాలిచ్చి మరి కొంత మందికిపట్టాలి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసినట్టు తెలిపారు. దీంతో వారు ప్రభుత్వ పథకాలకు అనరువులుగా ఉన్నారన్నారు. వెంటనే సర్వే చేసి ప్రభుత్వం కాస్తు కబ్జాలో ఉన్న గిరిజనులకు పట్టా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి పట్టాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఇరుప శ్రీనివాసరావు, కుర్ర రాజు, మామిడి నటరాజ్, మడకం సమ్మక్క, మీడియం సుజాత, కురుసం కన్నయ్య, కురుస మంగ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

కేటీఆర్ రాకతో ముందస్తు అరెస్టులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు అరెస్ట్

నవతెలంగాణ-గణపురం



ఐటీశాఖ మంత్రి కేటీఆర్ రాకతో భూపాలపల్లి జిల్లాలో ఉన్న కాంగ్రెస్ బిజెపి సిపిఎం సిపిఐ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేశారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో పాటు పలువురు భూపాలపల్లి వివిధ పార్టీల నాయకులను అరెస్టు చేసి డీసీఎం వ్యాన్ లో ఘనపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కేటీఆర్ రాకతో తమను అరెస్టు చేయడం సరికాదన్నారు. అనంతరం మధ్యాహ్నం సొంత పూచి కత్తు పై విడుదల చేశారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎస్ పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దోషులను పట్టుకోవడం మరిచి కాంగ్రెస్ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్ చేస్తూ రాజ్యాంగానికి వ్యతరేకంగా వ్యవరిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు స్వలాభం కోసం అక్రమాలు చేసి అక్రమంగా సంపాదించుకుంటున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, ములుగుపల్లి ఎంపిటిసి పుట్టపాక రాజయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూబీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహాదేవపూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ కోరారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి తో వారు సమ్మెలో కూర్చొని 12 రోజులు గడుసున్నా యూనియన్ లీడర్లను చర్చలకు పిలవకుండా కాలం వెళ్లదీయడం సరికాదన్నారు. ఈ పద్ధతి ఇలానే కొనసాగితే మధ్యాహ్న భోజన కార్మికుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండలం అధ్యక్షురాలు శారద పాల్గొన్నారు.

కోకో క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన గిరిజన విద్యార్థి

- ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రాజు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం గిరిజన క్రీడా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న భీమయ్య అనే విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరాజు తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-17 కోకో క్రీడలో భీమయ్య అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించాడని అన్నారు. ఈ మేరకు భీమయ్య ఈనెల 13, 14 తేదీలలో వనపర్తి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆ విద్యార్థిని పాఠశాల పీడీ శ్రీను ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్డీవో కార్యాల స్థల పరిశీలన



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలో ఐటిడిఏ ప్రక్కన నిర్మిస్తున్న నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణ స్థలాన్ని ములుగు ఆర్డిఓ సత్యపాల్ సోమవారం పరిశీలించారు. పాత తాసిల్దార్ కార్యాలయం శిధిలావస్తావలోకి చేరగా ఆ భవనాన్ని కూలగొట్టి ఆ స్థలంలో నూతనంగా తాసిల్దార్ కార్యాలయం ఆర్డీవో కార్యాలయం నిర్మిస్తున్నారు. డీఎంఎఫ్టీ నిధుల ద్వారా రూ.60 లక్షలు మంజూరు కాగా పనులు చేపట్టారు. కాగా స్థలాన్ని ములుగు ఆర్డీవో సోమవారం పరిశీలించారు. కార్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మించాలని డీటీ నితిన్, ఆర్ఐ శ్రీనివాస్‌లు ఆర్డీఓకు వివరించారు. స్థలం చుట్టూ పక్కాగా హద్దులు వేయించి మన ఆదీనంలోనే ఉండే విదంగా చూడాలన్నారు. భవిష్యత్ తరాలకు సరిపోయే విదంగా భవన నిర్మాణం చేపట్టాలన్నారు. భవన నిర్మాణం కోసం చేసిన మార్కింగ్‌ను పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట డీటీ నితిష్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ రాములు, సిబ్బంది కిరణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమానవళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఇప్పటినుంచి ఎన్నికల కోడ్ అమలు జరుగుతుందని అన్నారు. నిష్పక్షిపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పరిధిలో నూతన మంజూరు, నూతన శంకుస్థాపనలు పెట్టుకోవద్దని అన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు ర్యాలీలకు రెవెన్యూ డివిజన్ అధికారి పోలీస్ అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రకటనలకు సైతం అనుమతి తీసుకోవాలని 72 గంటల్లో ప్రైవేటు స్థలాలలో సైతం రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు ఫ్లెక్సీలు తొలగించాలని పేర్కొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి : డీజీపీ

మహాదేవపూర్ : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలని డీజీపీ అంజని కుమార్ యాదవ్ కోరారు. సోమవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించుకుని స్థానిక పోలిస్ అధికారులతో సమావేశమయ్యారు. కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన వద్ద చెక్ పోస్ట్‌ను, మేడిగడ్డ బ్యారేజీ వద్ద అవుట్ పోస్ట్ ఇన్ పోస్టులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా సహకరిస్తూ చట్ట వ్యతిరేకులను గుర్తించి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లిక్కర్ మనీ లాండరింగ్ డ్రగ్స్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసు నిఘా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పి రామ్మోహన్, మహాదేవపూర్ సిఐ కిరణ్ కుమార్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, మహాదేవపూర్ ఎస్ఐ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐదేండ్లలోపు పిల్లలకు టీకాలు..

- నేషనల్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్

నవతెలంగాణ - ములుగు

ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పిన ప్రతి టీకా వేస్తున్నట్టు నేషనల్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ అన్నారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుండి, నేషనల్ మానిటరింగ్,మిషన్ ఇంద్రధనస్సు 5.0,టీం సభ్యులు డాక్టర్ అరుణ్, డాక్టర్ ప్రశాంత్,ప్రాజెక్ట్ ఆఫీసర్లు డేవిడ్, ఫణిందర్ సోమవారం ములుగు జిల్లాకు వచ్చారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనస్సు 5.0 చిన్నారులకు ఐదు సంవత్సరంల లోపు పిల్లలకు టీకాలు ఇచ్చే కార్యక్రమం గురించి డీఎంహెచ్ఓ అప్పయ్య పరిశీలన బృందానికి వివరించారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనస్సు 5.0 కింద 109 సెషన్స్ జిల్లాలో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. లబ్ధిదారులు 280 మందిని గుర్తించామని ఇందులో 35 మంది గర్భిణీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ మిషన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పిన ప్రతి టీకాను వేస్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ 9 నుండి 14వ తేదీ వరకు టీకాలు ప్రతి ఒక్కరికి వేయాలని అన్నారు. అనంతరం కోల్డ్ చైన్ నిర్వహణ గురించి ఆరా తీశారు.అనంతరం వెంకటాపూర్ ములుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోల్డ్ చైన్ అమలు తీరును ఫార్మసిస్టు రాజమనిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ములుగులోని జిల్లా వాక్సిన్ స్టోర్‌ను పరిశీలించారు. టీ కాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లను , రిపోర్టులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్, ములుగు వైద్యాధికారి డాక్టర్ రిషిత, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్ సంపత్, సిహెచ్ఓ సదానందం పాల్గొన్నారు.



కొండాయి ప్రజలకు పునరావాసం కల్పించాలి

కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ- ములుగు

జంపన్న వాగు ఒక్కసారిగా ఉప్పొంగడంతో జులై 27న ఎనిమిది మంది తమ గ్రామస్తులను కోల్పోవడం, అపారంగా ఆస్తి నష్టం జరగిందని, కొండాయి ప్రజలకు పునరావాసం కల్పించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్లు, వివిధ కుల పెద్దలు పదిహేనుమంది కలిసి ములుగు కలెక్టర్ కార్యాలయంలో ప్రపజావాణిలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. తమకు దగ్గర్లోని ఎత్తైన సురక్షిత ప్రాంతం లో ఇళు నిర్మించి ఇవ్వాలని, తమను సురక్షిత ప్రాంతానికి తరలిస్తే బదులుగా తాము ప్రస్తుతం ఉంటున్న సుమారు 16 ఎకరాల గ్రామ కంఠ భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పజెబుతామని అన్నారు. ఈ మేరకు తమ గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఇంటి నుండి మొత్తం 280 మందితో సంతకాల సేకరణ చేశామని అన్నారు. వార్డ్ మెంబర్లు ఆలం సుశీల, బరిగెల బాబు, కులపెద్దలు అట్టం నాగరాజు, పరికి నాగయ్య, పరికి నర్సింగ రావు, వాసంపెల్లి సారయ్య, రాజారాం, మహేందర్ తదితరులు ఉన్నారు.

ఇండ్లలో ఉండైనా సమ్మె కొనసాగిస్తాం

మధ్యాహ్న భోజన వంట కార్మికులు


నవతెలంగాణ -ములుగు

ఎన్నికల కోడ్ వచ్చినా,ఇండ్లలో ఉండైనా సమ్మె కొనసాగిస్తామని మధ్యాహ్న భోజన వంట కార్మికులు అఆన్నరు. వంట కార్మికుల సమ్మె సోమవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య పాల్గొని మాట్లాడారు. పెంచిన వేతనాలను వెంటనే కార్మికుల ఖాతాలలో జమ చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు సెంటర్లో ఇరవై రోజులుగా సమ్మె చేస్తుంటే జాప్యం చేయడమేమిటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జేరిపోతుల పైడిబాబు, శ్యాంసుందర్, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సామల రమ, జనగాం శోభ, కుడుముల సమ్మక్క, ఉమాదేవి,మణెం సరోజన, ఆసరి లక్ష్మి, రాధ, కమలక్క, రాజక్క, స్వరూప, భాగ్య,రాజక్క, రాంబాబు, భద్రమ్మ, లలిత, కమల, సునిత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి ఎంపీటీసీ సత్కారం

నవతెలంగాణ- ములుగు

ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని పత్తిపల్లి ఎంపీటీసీ నూనవత్ మహేష్‌నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లాకు వరాలు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నా జ్యోతికి ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ అజ్మీర ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెలగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు బండి రాజశేఖర్, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్నలక్ష్మరెడ్డి, ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్, సమక్షంలో వివిధ పార్టీల నుండి 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ గోవిందరావుపేట మరియు ములుగు జిల్లా ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటామని సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పృథ్వీరాజ్, సర్పంచ్ భూక్య వాణి రాజునాయక్, సర్పంచుల ఫోరం గోవిందరావుపేట అధ్యక్షులు మోహన్ రాథోడ్, తొలి మలిదశ ఉద్యమకారుడు ఉద్యమకారుల సంఘం గోవిందరావుపేట అధ్యక్షులు అజ్మీర సురేష్, రైతు కోఆర్డినేటర్ పన్నాల శ్రీరామ్ రెడ్డి, సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





కాళేశ్వరంను దర్శించుకున్న డీజీపీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపురం మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని సోమవారం డీజీపీ అంజనీ కుమార్ దర్శించుకు న్నారు. వారికి ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడీ రాంరెడ్డి స్వామి ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారి శేష వస్త్రాలతో సన్మానించారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సీఐ కిరణ్ కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.



హెచ్ఎంకు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా చల్ల మొండయ్య ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను ఘనంగా సన్మానించారు.

చెల్పూర్ కాంగ్రెస్ పారీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా శంకర్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా దారకొండ శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం చెల్పూర్ గ్రామంలో టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు చెల్పూర్ గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా కంచర్ల కుమార్‌ను ఎంపీపీ కావటి రజిత-రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి రాందాస్ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్యనేని సంపత్ రావు దుబ్బపల్లి గ్రామ అధ్యక్షులు పల్లెపటి స్వామిరావు ఏనుగుల దేవేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నాయకులు రసమడుగు రవీందర్ రావు, అడపా శ్రీను, చిలువేరు తిరుపతి సభవత్ జగన్ జకినపల్లి భిక్షపతి దోడే రఘు, ఖాదర్ పాషా, గుండారపు ఓదెలు వేముల రవీందర్, గ్రామయూత్ ప్రెసిడెంట్ తీగల శ్రీకాంత్ ,ప్రధాన కార్యదర్శి చగర్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్ట్ కుటుంబానికి సీఎన్నార్ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ వాస్తవ్యులు, ఆత్మీయ మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్, ఆయుర్వేద వైద్య నిపుణులు అర్రం కిషన్ రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కిసం రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

సింగరేణి ఎన్నికలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ : బీజేపీ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణిలో ఎన్నికలు జరగకుండా తన అధికార బలంతో అధికార పార్టీ బీఆర్ఎస్, అనుబంధ సంఘం కార్మిక సంఘం టీబీజీకేఎస్‌లు అడ్డుపడుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఆరోపించారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1 గనిలో , కేఎల్పీలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కేటికే వన్ పిట్ కార్యదర్శి ఓరం లక్ష్మణ్, ఎండి యూసుఫ్,బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్‌లో కీర్తి రెడ్డి మాట్లాడారు. సింగరేణి ఎన్నికల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందనే కుట్రపూరితమైన ఆలోచనతో సింగరేణిలో ఎన్నికలు జరగకుండా కుయుక్తులు పన్నుతున్నదని అన్నారు. గెలిచిన టీబీజీకేస్ కార్మిక సంఘం అధికారులతో కుమ్మక్కై కేవలం పైరవీలకే పరిమితమైందని అన్నారు. జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంలో 19శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25శాతం అలవెన్స్ పెరుగుదల టీఆరఎస్ గొప్పతనం కాదని తెలిపారు. బిఎంఎస్‌తోపాటు కార్మిక సంఘాలు ఒకే దఫాలో చెల్లించాలని ఆందోళన చేస్తే, తప్పనిసరి పరిస్థితుల్లో యాజమాన్యం దిగివచ్చి ఏరియర్స్ లాభాల వాటా ఇవ్వాల్సి వచ్చిందన్నారు. బి ఎం ఎస్ ను సింగరేణి ఎన్నికల్లో గెలిపిస్తే కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రియంబర్స్ మెంట్ సాధిస్తామని,సింగరేణి కార్మికుల స్వంత ఇంటి కల నెరవేరుస్తామని, మెడికల్ బోర్డులో అవినీతి ని ప్రక్షాళన చేస్తామని, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పర్మినెంట్ కార్మికులతో తీపిస్తామని, తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో అల్లం శ్రీనివాస్, భాస్కర్,లక్ పతి, సుజెందర్ బ్రాంచి కార్యదర్శి, కడారి శంకర్, నారాయణ యూసుఫ్, ఈర్ల సదానందం, రంగనాయకుల జనార్ధన్, దామోదర్, రాసకట్ల నర్సింగరావు, మల్లారెడ్డి, తాండ్ర మొగిలి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామంలో పిట్టల చెంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపిపి చింతలపల్లి మలహార్‌రావు, ఎంపీటీసీ అవిర్నేని ప్రకాష్‌రావు ఆదేశాల మేరకు 3వ వార్డు సభ్యుడు లింగన్నపేట శ్రీధర్ పరామర్శించారు. 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరడుకొమ్మ రాజేశ్వర్ రావు, మేకల రాజయ్య, మెచ్చినేని ఆగారావు,మూజం శంకర్,భూక్యా రాజు నాయక్, ఎల్ మురళి, రెవెళ్లి లింగయ్య, లింగన్నపేట రమేష్, చింతల మల్లేశం, బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పాపయ్య విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్లిన గౌడన్నలు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపయ్య విగ్రహ ఆవిష్కరణకు సోమవారం గణపురం గౌడన్నలు భారీగా తరలి వెళ్లారు. సర్దార్ పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, వివిధ శాఖల మంత్రులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉండగా గౌడన్నలు భారీగా తరలివెళ్లారు.

బెల్లంపల్లి సురేష్ ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కలెక్టరేట ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా సోమవారం ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగను పోలీసులు ముందసుగాఅదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని, కానీ అణిచివేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయా నాయకులు తీరు మార్చుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు.....

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొమురయ్య, రఘు, సాంబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బీట్ల కొమురయ్య, బోడ రఘు, తాళ్ళపల్లి సాంబయ్యలను, ఎస్సిసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి అనిల్ నియమిస్తూ నియామక పత్రంను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు లాదే శ్యామ్ రావు, ఎన్ఎస్యు.ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ములుగు మండల ఎస్సిసెల్ అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన 'రాజ్ కుమార్'

నవతెలంగాణ -ములుగు

ములుగు పట్టణానికి చెందిన బీజేపీ ములుగు మండల మాజీ అధ్యక్షుడు, ఎంబీసీ కులాల జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. రాజ్ కుమార్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ , ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు విజయరాం నాయక్, బైకాని సాగర్ , ఎంపిటిసి ముదుతనపల్లి మోహన్, దొడ్డెపల్లి రఘురాం,గంటల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామానికి చెందిన కాట్రేవుల నాగమణికి రూ.60,000, జాగరి తిరుపతక్కకు రూ.10,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కల్ల గటయ్య, కాంగ్రేస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కాట్రేవుల నవీన్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చంద్రయ్య కాంగ్రెష్ నాయకులు తిరుపతి, కాటవేని రాజయ్య, అట్టేం రాజు,బట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా పూనెం సాయి

నవతెలంగాణ-వెంకటాపురం

గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా పూనెం సాయిని సోమవారం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ నియమించినట్లు తెలిపాడు. గోండ్వానా విద్యార్థి సంక్షేపరిషత్తు రాష్ట్ర కన్వీనర్గా ఇర్ప ప్రకాష్ ను నియమించడం జరిగిందని, ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.

మెట్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం మెట్‌పల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 28 మందిని పరిక్షించి అనారోగ్యం కలిగిన వారిలో ముగ్గురికి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి రక్త నమూనాలు సేకరించారు. వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన వారందరికీ మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, దోమలు విజృంభించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్, హెల్త్ సూపర్ వైజర్ జి సమ్మ,హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు అందజేత

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్ లో సోమవారం గ్రామ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క, ఎంపీటీసీ కుక్కల శ్రీను ఆధ్వర్యంలో క్రీడాకారులకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి సీఎం కెసిఆర్ స్పోర్ట్స్ స్కిట్స్ అందజేసి, గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామానికి, మున్సిపల్ వార్డుకు ఓ సమగ్ర స్పోర్ట్స్ కిట్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించడం దేశ చరిత్రలోనే ఇదే ప్రథమం అని అన్నారు. క్రీడారంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలవటమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి అజ్మీర ధర్మేందర్, ప్రజా ప్రతినిధులు క్రీడాకారులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి : ఎస్టీయూ

నవతెలంగాణ- ములుగు

విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని,గ్రామాల వికాసం, పునర్నిర్మాణానికి విద్యయే మూలం అనీ ఎస్టీయూ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆట సదయ్య అన్నారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరదలకు కొట్టుకు పోయిన ప్రభుత్వ పాఠశాలను సోమవారం సందర్శించారు. బోర్డులు, క్రీడా సామగ్రి,విద్యార్థులకు దుస్తులు,నోట్ పుస్తకాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో ఎస్టియు ఎల్లవేళలా ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అనేక మంది ఉపాధ్యాయులు విరాళాలు అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు మధుసూధన్ మాట్లాడుతూ జిల్లా లోని పాఠశాలకు సహకారం అందించిన వరంగల్ హనుమకొండ జిల్లా బాధ్యులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఎస్టియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేమునూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి కామగొని రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి సోలం క్రిష్ణయ్య,బాధ్యులు నాగరాజు, అల్లోజు కిషన్, ఏటూరునాగారం మండల బాధ్యులు మంచర్ల టవి వీరభద్రం, వాంకుడొత్ రాంబాబు, ఉపాధ్యాయులు వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి పోచయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. భార్య కూతుళ్ల కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి. వారికి ఉండేందుకు ఇల్లు కూడా లేదు. పరదాలు కట్టుకొని గుడిసెలోనే ఉంటున్నారు. పోచయ్య అనారోగ్యం బారిన పడటంతో వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందది. జయశంకర్ ఫౌండేషన్ వారిని ఆశ్రయించడంతో వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారికి రూ.2000 ఆర్థిక సాయం చేసి ఒక బియ్యం బస్తా నిత్యవసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, రాకేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కృషితోనే...

నవతెలంగాణ-వెంకటాపురం

కేంద్రమంత్రి కిష తోనే ఏటూరునాగారం డివిజన్ కేంద్రం ఏర్పాటు సాధ్యమైందని హై కోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివా సరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలో ఐఏఎస్ అధికారిని నియ మించాలని కోరారు. ఏటూరునాగారం డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటా పురం మండ లాలకు దూరాభారం తగ్గిందన్నారు. సహకరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వంకు హైకోర్టు సుప్రీం కోర్టు అడ్వకేట్, వెంకటాపురం వాస్తవ్యులు పిట్టా శ్రీనివాసరెడ్డి ధన్య వాదాలు తెలిపారు.

శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ - డెస్క్

మండల కేంద్రమైన కాటారం గారెపల్లిలో జాతీయ రహదారిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా చౌరస్తాలో సోమవారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాసు చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. చత్రపతి శివాజీ ఆదర్శ పరిపాలన కొనసాగించాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట కోటేశ్వర్, మాచర్ల రాజేందర్, పసుల శంకర్, చీమల రాజు, గౌరోజు రోశయ్య, గోనె మహేష్, సతీష్, తిరుపతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో నియంతపాలన :కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణలో సిఎం కేసీఆర్ ప్రభుత్వంలో నియంత పాలన సాగుతోందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ సోమవారం ఒకప్రకటనలో అన్నారు. జిల్లా కేంద్రంలో మంత్రి కెటిఆర్ పర్యటిస్తే ప్రతిపక్ష పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో నిర్భంధించడం ఏంటని ప్రశ్నించారు. ప్రజల్లోకి రావడానికి అధికారపార్టీ నాయకులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్నారని అన్నారు. దళిత బంధు,బిసి బంధు, గృహలక్ష్మీ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులకే బంధువులుగా మారయన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులకు ఖర్రు కాల్చి వాతపెట్టడానికి సిద్ధంగాఉన్నారన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ప్రకటనలో అన్నారు. భూపాలపల్లి జిల్లాలో సోమవారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలను కొయ్యూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎన్ని అరెస్ట్ లు,చేసిన దేశం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆపలేరన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కేసారపు చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య,దన్నపునేని అశోక్ రావు, బొబ్బిలి రాజు గౌడ్, ప్రభాకర్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

నవతెలంగాణ-డెస్క్

కాటారం మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన అనంతుల స్వాతికి మంజూరైన రూ.60 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వంశీ వర్ధన్‌రావు, మాజీ సర్పంచ్ నంది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- డెస్క్

కాటారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ఆర్డీవో కార్యాలయాన్ని భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఇన్నాళ్లకు తీర్చినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాటారం రెవిన్యూ డివిజన్ అధికారిగా నియమితులైన నారాయణ కు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ తోట జనార్దన్, సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కిరణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

- ఎన్నికల కోడ్ నేపథ్యంలో సభ సజావుగా సాగేనా!
- ఎంపీటీసీల హాజరుపై నెలకొన్న ఆసక్తి

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొత్త తీర్మానాలు ఆమోదించకుండా రివ్యూ సమావేశాన్ని మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించేది ఎవరు.?

ప్రస్తుత పరిస్థితుల్లో మండల వ్యాప్తంగా డెంగ్యూ వైరల్ విషజ్వరాలతో వనికి పోతున్నారు ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు జ్వరం సమస్యతో బాధపడుతున్నట్లుగా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయి. తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్య వీధుల వెంట విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు తదితర సమస్యలతో మండల ప్రజానీకం సతమతం అవుతున్నారు. వరదల వల్ల జరిగిన నష్టం ఇప్పటివరకు ఏ రైతుకు అందలేదు సరి కదా విద్యుత్తు లైన్లను సకాలంలో పునరుద్ధరించకపోవడం వల్ల కొంతమంది సాగు చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన గృహలక్ష్మి జాబితాలు అన్ని గ్రామపంచాయతీలోనూ పంచాయితీలు తగాదాలకు దారితీసాయి. బీసీ బందు కూడా ఇదే పరిస్థితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష ఎంపీటీసీలు అధికారులను ఏమాత్రం ప్రశ్నిస్తారో ఎలాంటి సమాధానాలు రాబడతారని అసంతృప్తితో ఉన్న ప్రజలు ఎదురుచూస్తున్నారు. గృహలక్ష్మి పథకంలో అసలు సిసలైన వారికి చోటు దక్కకుండా పక్క ఇల్లు పొలాలు ట్రాక్టర్లు ఉన్నవారికి జాబితాలో చోటు కల్పించడం పట్ల జరిగిన ధర్నాలు రాస్తారోకోల పై ఎవరు మాట్లాడతారు ప్రజలకు ఎంత మాత్రం న్యాయం చేస్తారు అని చూస్తున్నారు.

అసంతృప్త ఎంపీటీసీలు హాజరవుతారా లేదా!

అధికార పార్టీ ఎంపీటీసీలలో అసంతృప్తితో ఉన్న ఎంపీటీసీలు ఈ సమావేశానికి హాజరవుతారా లేదా అన్నది సందిగ్గంగా మారింది. గతంలో పలు సమావేశాలను బహిష్కరించిన ఎంపిటిసిలు ఇప్పటికీ తీవ్ర అసంతృప్తితో కొనసాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పలుదపాలుగా చర్చించుకున్న ఎంపీటీసీలు ఈ సమావేశంపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో వేచి చూడాలి. ఎన్నికల నగర మోగిన నేపథ్యంలో అసంతృప్తి ఎంపిటిసిల ను బుజ్జగించడంలో ఆ పార్టీ సీనియర్ నేతలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో. ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో అసంతృప్తి ఎంపీటీసీల పయనం ఎటు అన్న ప్రశ్న ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితుల్లో నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశం సాగే విధానంపై సర్వత్ర మండల వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొని ఉంది.

బీఎస్పీ ఎన్నికల నగారా సభకు తరలిన జిల్లా నాయకులు

నవతెలంగాణ -ములుగు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ముఖ్య మంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ 17వ వర్ధంతి సందర్భంగా, హైదరాబాద్‌లో ఎక్సిబిషన్ మైదానంలో సోమవారం నిర్వహించారు. బీఎస్పీ ఎన్నికల నగారా సభకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద, కాన్షిరాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జులు బడే కృష్ణ, వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ (రిటైర్డ్ ఆర్మీ) మాట్లాడారు. మాన్య శ్రీ కాన్షిరామ్ 99 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం ఒక రాజకీయ పార్టీ ఉండాలని, బహుజనులు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ జయంతి 1984 ఏప్రిల్ 14న బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడన్నారు. బహుజనుల అధికారం కోసం ఏనుగు గుర్తు ను గెలిపించాలన్నారు. సభకు బీఎస్పీ రాజ్యసభ సభ్యులు, 8 రాష్ట్రాల కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పసులది ముఖేష్, జిల్లా మహిళా కన్వీనర్ గుంటపూడి తిరుమల, జిల్లా ప్రధాన కార్యదర్శి కడపాక రాజశేఖర్ వర్మ, అసెంబ్లీ అధ్యక్షులు ఎంపెల్లి వీరస్వామి, బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈసం హరికృష్ణ, జిల్లా మహిళా నాయకురాలు విజయలక్ష్మీ, మండల అధ్యక్షులు రమేష్, ఉర్లుగొండ మురళి, కోగిల అజయ్ కుమార్, ఎంపెల్లి రాజు, నద్దునూరి రాజబాబు, సోషల్ మీడియా జిల్లా కన్వినర్ సందీప్ సంగీ, తదితరులు పాల్గొన్నారు.



పామ్ ఆయిల్ పంట సాగుకు దరఖాస్తుల స్వీకరణ

మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం పరిధిలో పామాయిల్ పంట సాగుకై ఆసక్తిగల రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే జితేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జితేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పామ్ ఆయిల్ సాగు పై 11.10.2023 న ఉదయం 10గంటలకు రైతు వేదిక గోవిందరావుపేటలో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. పామ్ ఆయిల్ సాగు చేయదలచిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అవగాహన సదస్సు రైతులు హాజరై పంట సాగుపై మెలకువలు తెలుసుకోవడంతోపాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. రెవెన్యూ లేదా పోడు పట్టా బుక్ జిరాక్స్, ఆధార్ , బ్యాంక్ పాస్ బుక్, ఫోన్ నంబర్ రెవెన్యూ పట్టా లాండ్స్ తో పాటు, ఆర్ఓఎఫ్ఆర్ పోడు పట్టా ఉన్న రైతులకు కూడా పామ్ ఆయిల్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు సావేశానికి హాజరు కావాలని కోరారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ సమ్మయ్య

నవతెలంగాణ-డెస్క్



కాటారం రెవిన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభో త్సవంలో ప్రోటోకాల్ పాటించని తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య డిమాండ్ చేశారు. మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీపీ, ప్రతిపక్షానికి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతిని ధులు సర్పంచులు, ఎంపీటీసీలను ఆర్డిఓ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాల్సిన తహసి ల్దార్, బిఆర్ఎస్ కార్యకర్తలా వ్యవహరిస్తూ కేవలం బీఆర్ఎస్ అధికార ప్రజాప్రతినిధులను మాత్రమే ఆహ్వానించారని అన్నారు. కార్యాలయాన్ని హుటాహుటిన ప్రారంభించిన తాసిల్దార్‌ను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.. ఆర్డిఓ కార్యాలయంలో కనీస వసతులు, కూర్చోవడానికి కుర్చీలు సైతం లేకున్నా ఎన్నికల కోడ్ వస్తుందని, ప్రచారం లో చెప్పుకోవడానికి పనికొస్తుందని ప్రధాన ఉద్దేశంతో కార్యాలయాన్ని దొంగచాటుగా ప్రారంభించారని ఆరోపించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే మండలంలో ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు చేసే తహసిల్దార్‌ను కాటారంకు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. పజా సమస్యలను పట్టించుకోవడంలో, సిబ్బందితో వ్యవహరిస్తున్న తీరు కూడా సక్రమంగా లేదని ఆరోపించారు. ప్రజా ప్రతిని ధులను అగౌరపరుస్తున్న సదరు తాసిల్దార్ నాగరాజుపై శాఖపరమైన చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపడుతామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో పోస్ట్ మాన్ సాబీర్‌కు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం పోస్టల్ కార్యాలయంలో తాత్కాలిక పోస్ట్ మాన్‌గా పనిచేస్తున్న సాబీర్ హుస్సేన్ సోమవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సాబీర్ మండలంలోని చిన్నబోయిన పెల్లి నుండి ఏటూరునాగారం వస్తున్నాడు. పెట్రోల్ బంక్ వద్ద బులెరా వాహనం ఒక్కసారిగా రావడంతో సాబీర్ వాహనం అదుపుతప్పి బొలేరోను ఢీకొట్టింది. దీంతో సాబీర్ రెండు దవడలు తీవ్రంగా గాయపడినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం సాబీర్ ను జిల్లా కేంద్రానికి తరలించారు. సాబీర్ కుటుంబం ఆర్థికంగా బాగా చితికి పోవడంతో వైద్య ఖర్చులకోసం దాతల నుండి విరాళాలు సేకరిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని సాబీర్ కుటుంబం కోరుతోంది.

విద్యుత్ లైన్ కోసం చెట్లు నరికివేత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక నుండి సున్నపురాళ్లగడ్డ మీదుగా మైలారం వరకు రోడ్డు కిరువైపులా చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ లో పెంచిన 37మొక్కలను విద్యుత్ కాంట్రాక్టర్ సిబ్బందితో నరికి వేయించారు. అవెన్యూ ప్లాంటేషన్లో చెట్లను నరికి వేయవద్దని విద్యుత్ లైన్‌లను మరొకచోట నుండి వేసుకోవాలని స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ, మొక్కలను నరికి వేసినట్లు సర్పంచ్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇదే విషయమై స్థానిక ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి తెలియజేయగా, సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీవో కష్ణమూర్తి తెలిపారు. మొక్కలను నరికి వేయడంపై ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణానికి చెందిన మున్నూరు కాపు నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భైరు రాజాలు, భైరు కుమారస్వామి, బొల్లం బుచ్చిరాములు, గోలి బిక్షపతి, పోశాల జగన్, పోశాల వెంకన్న, దేవులపల్లి బిక్షపతి, భైరు నర్సయ్య , భైరు మల్లేష్, భైరు సతీష్ తదితరులు పార్టీలో చేరారు. రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు మాదాసు రవి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, యాసం బాలకృష్ణ, సూరం రాజిరెడ్డి, తాటిపల్లి శివకుమార్, బిక్షపతి, బోల్లెబోయిన వీరస్వామి, పాడిషెట్టి సత్యం, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌకబారు విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇకనైనా వారు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న చౌకబారు విమర్శలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ, వాటి గురించి ప్రజలకు వివరించారు. మహిళలు, భూమిలేని నిరుపేదలలో కాంగ్రెస్ పార్టీపై వస్తున్న అపూర్వ స్పందన చూసి అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇతర రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3గంటల కరెంటు వస్తుందని చౌకబారు మాటలు మాట్లాడడం సరైంది కాదన్నారు. ఏ రాష్ట్రమైనా ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు చిందం రవి, వలి హైదర్, జంగారెడ్డి, రాజ్ కుమార్, నరేష్ రెడ్డి, భాస్కర్, ప్రభాకర్ రెడ్డి, నవీన్, కుమార్, రియాజ్, కుమారస్వామి పాల్గొన్నారు.

టిజిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం గ్రామానికి చెందిన బాల్లే వెంకట రాజును తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. సోమవారం హనుమకొండ హరిత హోటల్లో జరిగిన తెలంగాణ గౌడ సంఘం జనరల్ బాడీ మీటింగ్‌లో నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం, జిల్లా అధ్యక్షుల గోశాల పద్మ స్వామి, మార్కర్ రవీందర్, నిరాజ్, మండ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆరవ డివిజన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గారు ఆదేశానుసారం సోమవారం 6వ డివిజన్ బొక్కలగడ్డలోని ఈద్గా చర్చి కాలనీలో 25 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్,అజాజ్ అహ్మద్,హనీఫ్ మరియు బారాస ముఖ్యనాయకులు, కాలనీకమిటీల సభ్యులు, కాలనీ వాసులు వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.


డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని కలెక్టరేట్‌లోకి మార్చాలి

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని హనుమకొండ కలెక్టరేట్లోకి మార్చాలని కోరుతూ యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏవో కష్ణమూర్తికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాటాడుతూ జిల్లాల విభజన తర్వాత నూతన కలెక్టరేట్ ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం కొనసాగడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నగర చివర ఉండడం వలన ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన ఏమైనా సమస్యలు చెప్పుకుందాం అంటే ఆ ఆఫీస్ ఎక్కడ ఉందో కూడా సామాన్య ప్రజలకు తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి వెళ్లిన ఏ అధికారి ఉంటాడో ఉండడో కూడా తెలియని పరిస్థితిని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆ కార్యాలయంలో అధికారులు ఇష్టనుసారంగా సారంగా వ్యవహరిస్తున్నారని వారి సమయపాలన వారి క్రమశిక్షణ కొరబడిందని వారు వాపోయారు. వారిపై పైఅధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లా విభజన జరిగి ఇని సంవత్సరాలు గడుస్తున్నా నూతన కలెక్టరేట్ కట్టిన ఎందుకు మార్చడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఆ కార్యాలయాలను ఇక్కడికి మార్చక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి డిఎంహె చ్ఓ కార్యాలయాన్ని కలెక్టర్ లోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఉన్న అధికారుల పని పట్ల విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముందు దీక్ష కార్యక్రమాన్ని చేపడ తామని హెచ్చరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ ప్రశాంత్ రాకేష్ లతోపాటు తదితరులు ఉన్నారు.

సామాజిక హక్కులు కేవీపీఎస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-శాయంపేట

సామాజిక హక్కులు కులవివక్షపోరాట సమితి తోనే సాధ్యం అవుతాయని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ అన్నారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు బొట్ల కుమార్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మామిడి రమేష్ మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఏర్పడి, అప్పటి నుండి ఇప్పటికీ 25 సంవత్సరాలుగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకై, దళిత, గిరిజన, బలహీన వర్గాల తదితరులు పై కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక,సమానత్వం, సామాజిక, ఉద్యమాల ఆశయాలను కొనసాగుస్తుందన్నారు. గత 25 సంవత్సరాల్లో అనేక రకాల విజయాలను సాధించిందనీ, ఎస్సీ, ఎస్టీ, పున్నయ కమిషన్,342 జీవో ప్రకారం 100 యూనిట్ల ఉచిత విద్యుత్ కరెంటు, 12 జీవో ప్రకారం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ.2.50 లక్షలు, 32 జీవో ప్రకారం స్మశాన వాటికలకి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, మహిళలపై లైంగిక, వేధింపులు కేంద్ర ,రాష్ట్ర, ప్రభుత్వాలు సంక్షేమ, పథకాల అమలుకోసమై కులం, మతం పేరుతో ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై కులదూహంకార హత్యలు వాటికి వ్యతిరేకంగా ఆర్థిక, సమానత్వం, కులసమానత్వం కాపాడాలని లక్ష్యంతో దేవాలయాల, ప్రవేశాలు దళితపేటలో అభివద్ధి ,బడ్జెట్ కేటాయింపుల్లో అలాగే అనునిత్యం, దళితులపై జరుగుతున్న, అకత్యాలను ,ఎండగడుతూ 25 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాన్ని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీయస్ మండల నాయకులు రేణుకుంట్ల సుమన్, రాజు, సునీల్ పాల్గొన్నారు.

కేయూ సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు

- దీక్షను విరమింప చేసిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత 34 రోజుల నుండి పిహెచ్‌డిలో అకాడమిక్ ఇయర్లో కొన్ని అవకతవకలు జరిగాయని ఎకాడమీ క్లియర్ కోల్పోతున్నాం అనేటువంటి ఆవేదనతో విద్యార్థులు దీక్షలు చేపట్టడం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గత 30 సంవత్సరాల నుండి అనుబంధం ఉన్నటువంటి వ్యక్తిగా వారిలో కుటుంబసభ్యుడిగా వారి సమస్యలపై వెంటనే స్పందించి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దాని ఫలితంగా నగరానికి మంత్రి వచ్చినప్పుడు విద్యార్థుల సమస్యల పైన మాట్లాడి వెనువెంటనే స్పందించి, విద్యార్థి ప్రతినిధులతో మాట్లాడి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యా ర్థుల కోరిక మేరకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, వాకాటి కరుణతో మాట్లాడతానని అన్నా రు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందించి తెచ్చే టువంటి మంత్రి కేటీఆర్ విద్యార్థుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరిస్తాం 'ని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు విలువలతో కూడినటువంటి విశ్వ విద్యాలయాలు కూడా అభివృద్ధిపథంలో సాగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకుంటుందన్నారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని, హామీ త్వరలోనే నెరవేస్తామని అన్నారు. దీక్ష చేస్తున్నటువంటి వారిని నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. విద్యార్థుల సమస్యలు గానీ ఏ సమస్యలైనా కూడా పరిష్కారం చేసే దిశగా అందరూ ప్రయత్నం చేయాలని,ఈ ఎన్నికల సమయం కాబట్టి రాజకీయాలు చేయొద్దని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిమ్మరసం తాగించి వారి దీక్షని విరమింపచేశారు..ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు కూరపాటి వెంకట నారాయణ, సదానందం, రవీందర్, సంగాని మల్లేశం, ఇస్తారి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, వీరస్వామి, తిరుపతి యాదవ్, వీరేందర్, బొట్ల మనోహర్, రాజు నాయక్, రాంబాబు, రాజేష్, శంకర్, నాగరాజు,విజయ్ కన్నా, రాకేష్, కష్ణ, పాషా, అంబాల కిరణ్, మేడ రంజిత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

లివర్ మార్పిడి శస్త్రచికిత్సల్లో గ్లెనీగల్స్ గ్లోబల్ అగ్రగామి

- అజర ఆసుపత్రిలో అందుబాటులో అత్యాధునిక వైద్యసేవలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

లివర్ మార్పిడి శస్త్రచికిత్సల్లో ఎన్నో అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ అగ్రగామిగా కొనసాగుతున్న గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్స్ ప్రత్యేక లివర్ క్లినిక్‌ను వరంగల్‌లోని ములుగు రోడ్డులోని అజర హాస్పిటల్‌లో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతీనెలా 2వ సోమవారం ఉదయము 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అజర హాస్పిటల్‌లో నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఎండి. మాట్లాడుతూ శరీరంలోనే అతిపెద్ద అవయం లివర్ (కాలేయం). లివర్ మన శరీరంలో జీర్ణక్రియ, జీవక్రియ, రోగనిరోధకశక్తిని పెంచడంతో పాటు పిత్తరసాల ఉత్పత్తితో పాటు ఎన్నో జీవన క్రియలకు కిలకంగా పనిచేస్తుంది. ఫ్యాటిలివర్, ఆల్కహాల్, హెపటైటిస్-బి హెపటైటిస్-సివంటి వైరల్ ఇన్ఫెక్షన్లు, హెపాటిక్ సిరల్లో అవరోధం, డ్రగ్ ప్రేరిత కాలేయ గాయాలు, విల్సన్ వ్యాధి వంటి జన్యుపరమైన వ్యాధులతో పాటు ఇతరత్రా కారణాల వల్ల కాలేయ వ్యాధులు పెరుగుతున్నాయి. కాలెయ వనితీరు క్షీణించినప్పుడు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది, కొన్ని సార్లు ప్రాణాంతకంగా కూడా మారవచ్చు.ప్రస్తుతం భారతదేశంలో మధుమేహం, ఊబకాయం (అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెపుతున్నాయి. ఈ రెండు పరిస్థితులు లివర్ వ్యాధులు పెరగానికి కారణమవుతున్నాయి. మన ఆహార విధానాలు మారుతున్న జీవనశైలి, ఉరుకుల పరుగుల జీవితంతో ఎంతో మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఫ్యాటి లివర్, లివర్ జబ్బులే కాకుండా డయాబెటిస్, గుండె సంబంధ సమస్యలకు దారితీయవచ్చని సీనియర్ కన్సల్టెంట్ హెపటాలజిస్ట్ లీడ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ చందన్‌కుమార్ తెలిపారు. లివర్ వ్యాధులను ముందుగానే గుర్తించి నిపుణుల పర్యవేక్షణలో సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ద్వారా నివారించవచ్చునన్నారు.

మన శరీరంలో పునరుత్పత్తి కలిగిన ఏకైన అవయవం లివర్ అని లివర్ సంబంధ వ్యాధుల పట్ల స్థానిక ప్రజల వద్దకే నిపు ణుల వైద్య సేవలను అందించేందుకు వరంగల్‌లో ప్రత్యేక లివర్ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు సీనియర్ కన్సల్టెంట్, హెపటోబిలియరి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమర్‌నాథ్ రాజు తెలిపారు. ఆల్కహాల్,ఫ్యాటీలివర్, వైరల్ వంటి ఇతర కారణాల వల్ల లివర్ సిర్రోసిస్ ఉన్న వారిలో లివర్‌మార్పిడి శస్త్రచికిత్స చేస్తాం. లివర్ ఫేయిల్యూర్, అక్యూట్ అన్ క్రానిక్ లివర్ ఫెయిల్యూర్, పిల్లల్లో జన్యు జీవక్రియ వ్యాధులు, లివర్ క్యాన్సర్ మొదలైన సమస్యలతో బాధపడుతున్న వారిలో లివర్ మార్పిడి శస్త్రచికిత్స సకాలంలో చేయించుకోవడం వల్ల సాధారణ జీవితం గడవవచ్చని కన్సల్టెంట్ హెపాటో బిలియరి లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ రాజ్‌గోపాల్ ఆచార్య తెలిపారు. హైదరాబాద్‌లోని లక్డికాపూల్‌లోని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ భారతదేశంలోనే అత్యుత్తమ బహుళ సంరక్షణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ఒకటిగా ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యులు అత్యుత్తమ వైద్య సదుపాయాలతో సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడంలో గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ ముందుంది. 2003లో విజయవంతంగా కాలెం మార్పిడి శస్త్రచికిత్స కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోనే రెండవ అతిపెద్ద ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా అగ్రగామిగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 980 కంటే ఎక్కువ కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలతో పాటు పీడియాట్రిక్ లివర్ మార్పిడి శస్త్రచికిత్సలు చేసిన అద్భుత రికార్డు రోగులకు వైద్యసేవలను అందించడంలో గ్లెనీగల్స్ గోబల్ హాస్పిటల్ నమ్మకాన్ని పొందిందని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు 040 30 64 4444 నెంబర్లో సంప్రదించవచ్చు. గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్స్ బెంగుళూరు, హైదరాబాద్ చెన్నై ముంబాయిలలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా విస్తరించింది. ఆసియాలోనే బహుళ అవయవ మార్పిడి శస్త్రచికిత్సల కోసం అత్యంత ప్రాధాన్యత ఉన్న బ్రాండ్ హాస్పిటల్ సమూహం. గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్స్ మాతృ సంస్థ ఐహెచ్‌హెచ్ హెల్త్ కేర్‌లో 84 హాస్పిటల్స్ సమూహంగా 18000 వేల కంటే ఎక్కువ లైసెన్స్‌బెడ్స్‌తో ప్రముఖ ప్రీమియం ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌గా గుర్తింపు పొందింది. మలేషియా, సింగపూర్, టర్కీ, భారతదేశంలోని స్వదేశీ మార్కెట్‌లోనేకాక చైనా హాంకాంగ్‌లో అగ్రగామిగ ఉంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన్ కుమార్ హైటలజిస్ట్, డాక్టర్ రాజగోపాల్ చారి ఎమ్మెస్ ఎంసి హెచ్, లివర్ ట్రాన్స్ ప్లాన్ సర్జన్, అమర్నాథ్ రాజ్ ఎమ్మెస్ ఎంసిహెచ్, లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ప్రత్యేక నిధులతో వర్ధన్నపేట అభివృద్ధి
- రూ.104 కోట్లతో అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్





నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఏకైక ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పని చెస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పే ర్కొన్నారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రూ.104కోట్ల 74లక్షల రూ పాయలతో చేపట్టిన మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ జంక్షన్, ఆర్ అండ్ బి రోడ్లు, అంతర్గత సిసిరోడ్లు, స్మశాన వాటికలు, మిషన్ భగీరథ, ప్రభుత్వ జూనియర్ కళాశాల,100పడకల ప్రభుత్వ అస్పత్రి, ఆర్టీసీ బస్టాండ్, కుల సంఘాల కమ్యూనిటీ హల్లు వంటి పలుఅభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం సుమారు 3వేల మందితో భారీ భహిరంగ సభ నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. వర్ధన్నపేట పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడమే కాకుండా నూతన మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో ప్రత్యేక నిధులతో ఘననీయమైన అభివద్ధి పనులను చేపట్టి నట్లు తెలిపారు. రెండు పర్యాయలు అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకునేందుకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీగడపకు చే ర్చేందుకు ప్రతినిత్యం కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గాన్ని అభివద్ధిలో ముందు వరుసలో ఉంచామని, భవిష్యత్ లో మరింత అభివద్ధి చేసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గ ప్రజలు అండగా నిలవాలని, మరోసారి అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, లలితా యాదవ్, ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏలేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తోటకు రాజమణి, తుమ్మల రవీందర్, మంచాల రామకష్ణ, పాలకుర్తి సు జాత సారంగపాణి, పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, మండల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

62, 63 డివిజన్‌లలో అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-డెస్క్

కాజీపేట పరిధిలోని 62, 63 డివిజన్ పరిధిలోని సోమిడి మంతుర్తి ఐలయ్య నగర్ నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63 విజయశ్రీ రజాలి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లో అనేక రంగాల్లో అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని, అభివృద్ధి ఏకైక లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు, 62, 63 డివిజన్లను ఆదర్శ డివిజన్లుగా తీర్చిదిద్దుతామన్నారు. డివిజన్లో ఉన్న అన్ని సమస్యలపై, పెండింగ్లో ఉన్న పనులను త్వరగా వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తిచేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ గోపి, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ మేరుగు రాజయ్యయాదవ్, బొంద్యాల్, మంతుర్తిఐలయ్యనగర్ కాలనీ పెద్దలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కేవీపీఎస్ నిరంతరం పోరాటం

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య



నవతెలంగాణ-డెస్క్

దళితుల హక్కుల సాధన కొరకు కేవీపీఎస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అన్నారు. కెవిపిఎస్ 25 సంవత్స రాల ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా కాజీపేట మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు గడ్డం అశోక్ అధ్యక్షతన జెండా ఆవిష్కరన కార్యక్రమం సోమవారం నిర్వ హించగా ముఖ్యఅతిథిగా సాంబయ్య హాజరై మాట్లాడుతూ 1998 అక్టోబ ర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా ఏర్పడిన కేవీపీఎస్ 25 సంవత్సరాలుగా కుల వివక్షకు వ్యతిరేకంగా, దళిత హక్కుల సాధనకు అనేక రకాలుగా పోరాడి విజయాలు సాధించింది, ముఖ్యంగా ఎ స్సీ,ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం, కులాంతర వివాహితులకు రూ.2.50 లక్షల ప్రోత్సాహకం, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి జీవోలను సాధించి పెట్టిందన్నారు. ప్రతి దళిత సమస్యపై నిరంతరం పోరాడుతూ కుల దురంకారహత్యలు, దళితులపై దాడులు వివక్షతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న దళిత వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణకు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రాబోవు కాలంలో దళితుల సమస్యలపై అన్నిరకాల వివక్షతలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గద్దల బద్రి, తిక్క సాంబయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, వాస్కుల దేవేందర్, రాపర్తి సంపత్, కుమార్, రెడ్డికి గజ్జల ఎల్లయ్య, మల్లమ్మ రాజేశ్వరి, క్షవరవత్తిదారుల జిల్లా కన్వీనర్ జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల 20వ రోజు సందర్భంగా సోమవారం హనుమకొండ డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సోమవారం ఎన్నికల నోటఫికేషన్ విడుదలైన నేప థ్యంలో సెప్టెంబర్ 20 నుండి మధ్యాహ్న భోజన వంట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. మంగళవారం నుండి వంట కార్మికులు తమ విధుల్లోకి వెళ్లాలని మధ్యాహ్న భోజనపథకం వర్కర్స్ యూ నియన్ ఏఐటియుసి హన్మకొండ జిల్లా అధ్యక్షులు దర్శుల రామ్మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డంలలిత ప్రకటించారు. గత 20రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెతో పెంచిన వేతనాలు బకాయి బిల్లులు విడుదల చేసినట్లు అధికారికంగా అధికారులు ప్రకటించిన వంట కార్మికులఖాతాలో జమ కాకపోవడంతో సమ్మెను కొనసాగించడం జరిగిందని ఎన్నికలకోడ్ నేపథ్యంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఇప్పటికైనా తక్షణం వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రారంభించిన అల్పాహారం రాగిజావ వలన కార్మికులకు అదనపు బారం అవుతుందని కార్మికులకు కనీసం నెలకు రూ.10వేలు చెల్లించాలని, ప్రమాద బీమా గుర్తింపు కార్డుల అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. 20రోజులుగా సమ్మెలో పాల్గొన్న వంట కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ దర్నాలో లక్ష్మి, రమ, స్వరూప, కవిత, ఇందిర ఐలయ్య ,రాధమ్మ, శారద ,విమల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రింట్ మీడియా జర్నలిస్టులకు ప్రాధాన్యనివ్వాలి

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ మీడియా జర్నలిస్టులకు విలేకరుల సమావేశాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్‌ను తెలంగాణ ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను కేయు ఎస్‌డిఎల్ సి క్యాంపస్ లో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వినతి పత్రం ద్వారా విన్నవించారు.వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ కన్వీనర్ కొల్లా కష్ణ కుమార్, కో కన్వీనర్స్ కంకణాల సంతోష్,కట్కూరి రవికుమార్ ,చింతల సత్యనారాయణ ,ఊటుకూరి సాయిరాం, గౌరవ సలహాదారులు నాయకపు సుభాష్, బొల్లారం సదయ్య, సీనియర్ జర్నలిస్ట్ జగన్, రిపోర్టర్స్ ప్రశాంత్, అర్షం రాజ్ కుమార్, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,గుండె కుమార్ తదితరులు ఉన్నారు.

పశ్చిమ ఎంసీపిఐ (యు) అభ్యర్థిగా గడ్డం నాగార్జున

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ ఎంసిపిఐ యు అభ్యర్థిగా గడ్డం నాగార్జునఎంపికయ్యారు. సోమవారం ఓంకార్ భవన్ హైదరాబాదులో జరిగిన సమావేశంలో బిఎల్ఎఫ్ భాగస్వామ్యపక్షాలు బలపరిచిన వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ ఎంసీపిఐ(యు) అభ్యర్థిగా గడ్డం నాగార్జునను ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, బిఎల్ఎఫ్ రాష్ట్రచైర్మన్ నల్ల సూర్యప్రకాష్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎంసీపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ గడ్డం నాగార్జున మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ సర్కారు ప్రజల ఆశల్ని అడియాశలు చేసిందన్నారు. పూలే, అంబేద్కర్, కారల్ మార్క్స్ ఆలోచన విధానాన్ని జోడించి రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమన్యాయం సాధించడం కోసం ఎంసిపిఐ (యు), బిఎల్ఎఫ్ కలిసి పోరాటం చేస్తుందన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-డెస్క్

కాజీపేట మండలం 47వ డివిజన్ పరిధిలోని బొడగుట్టలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసి రోడ్డు,బతుకమ్మ విగ్రహా ఏర్పాటుకు సోమవారం కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దువ్వా కనుకరాజ్,నాయకులు గబ్బెట శ్రీనివాస్, నయీం జుబెర్ పాల్గొన్నారు.

మోరీలు పూడ్చి వేసిన అధికారులు

నవతెలంగాణ-నర్సింహులపేట



'నవతెలంగాణ'కు స్పందన

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో వెళ్లే మార్గంలో వేసిన మోరీలను సోమవారం అధికారులు పూడ్చారు. **'నవతెలంగాణ'**లో అక్టోబర్ 4న **గ్రామ సర్పంచ్ పనులు చేసినా... ఉప సర్పంచ్ సంతకం పెట్టట్లేదు..?** ఏడాదిగా ఎదురుచూపులు అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు, ఎంపీఓ సోమ్లాల్ మోరీలను పూడ్చి ఎస్సీ హాస్టల్‌కి వెళ్లే విద్యార్థులకు రహదారిని ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఒత్తిడి లేని విద్య అందించడమే లక్ష్యం

జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒత్తిడి లేని విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తనిఖీ చేశారు. కళాశాల రికార్డులు, అధ్యాపకుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ ప్రాక్టికల్‌కు 20 మార్కులు, థియరీకి 80 మార్కులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. నారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నచ్చేలా బైక్‌లు ఉండాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

నవతెలంగాణ-మరిపెడ

మోటార్ బైకు రంగంలో బజాజ్ కంపెనీ ప్రజలను, వినియోగదారులను ఆకర్షించే విధంగా షో రూమ్‌లో వినియోగదారులకు బైకులు అందుబాటులో ఉండాలని నూతనంగా లాంచ్ చేసిన పల్సర్ ఎన్150 యువతను అత్యధికంగా ఆకట్టుకునేలా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని నాని మోటార్స్ షోరూంలో బజాజ్ పల్సర్ నూతన మోడల్ ఎన్ 150 బైక్‌ను మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోత్ వెంకన్నలతో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం సూపర్వైజర్ కొండ కష్ణ, బజాబ్ ఫైనాన్సర్ మెరుగు రాము, శ్రీరామ్ మేనేజర్ కిషోర్, అసిస్టెంట్ మేనేజర్ ఉపేందర్, మెకానిక్ అనీల్, టీవీఎస్ షోరూం డీలర్ శ్రీనివాస్, హెూండా షోరూం డీలర్ నగేష్, హీరో షో రూం డీలర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం

మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుగులోతు రాములు నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతు రుణమాఫీ పేరుతో రైతులకు మెసేజ్లు వచ్చాయని ఎకౌంట్లో డబ్బులు పడలేదని తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని వైయస్సార్ టిపి మహబూబాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి గూగుల్‌లోతు రాము నాయక్ విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంకు ముందు రైతులతో ధర్నా నిర్వహించారు. రాము నాయక్ మాటాడుతూ రైతు రుణమాఫీ అని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఎవరి అకౌంట్లో కూడా డబ్బులు పడలేదని, కానీ డబ్బులు పడ్డట్టు మెసేజ్లు వచ్చాయని, రైతులు బ్యాంకులో చుట్టూ గత రెండు నెలల నుండి తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఅజ్మీర మంగ్యతేజావత్ మంగయ్య, బానోత్ లింగయ్య, భూక్య మంచ, భూక్య కిషన్, ఆంగోత్ రాములు, భాను సేవియా పాల్గొన్నారు

దళిత బంధు పథకంలో అవకతవకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కల్వల గ్రామంలో దళిత బంధు పథకంలో అవకతవకలు జరిగాయని పలువురు నిరసన చేపట్టారు. దళిత బంధు పథకం అర్హులకు కాకుండా అనుచరులకు దళారులకు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాల్వల గ్రామంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేయడంతో కేసముద్రం నుండి మహబూబాబాద్ వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది.

కాంగ్రెస్, బీజేపీ నేతల అరెస్ట్

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరు పర్యటన సందర్భంగా సోమవారం పోలీసులు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. తెల్లవారుజామున ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలని అణిచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడతామన్నారు. నిరసన తెలపడం అనేది ప్రజాస్వామ్యంలో ఉన్న హక్కు అని,రాష్ట్రప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. నిరసనలను తెలపకుండా, ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ప్రభుత్వం చూస్తుందని మండిపడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

సైరన్ వాహనాలు వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-గూడూరు

మండలంలో కొన్ని సైరన్ ప్రవేట్ వాహనాలు సైరన్ పెట్టుకొని తిరుగుచున్నారని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్ తెలిపారు. ఎవరైనా సైరన్ వాహనాలు వినియోగించినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ వాహనలకు మాత్రమే అర్హత కలిగిన అధికారులు వినియోగిస్తారని ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు వినియోగించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కోడి (కోడ్) కూసింది - అంతా గప్ చుప్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలే కాకుండా మరికొన్ని ఇతర పార్టీలు ఈ ఎన్నికల్లో గెలుపు తీరానికి చేరేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. అంతా అనుకున్నట్లుగానే సోమవారం మధ్యాహ్నం ఎన్నికల సంఘం షెడ్యూ ల్‌ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దఫాలో అసెంబ్లీకి ఎన్నికల ను నిర్వహిస్తున్నారు. నేటి నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమ లులోకి వచ్చిందని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించిన నేపథ్యంలో వ్యవహారమంతా గప్ చుప్‌గా సాగనుంది. ప్రభుత్వ పరంగా ఏ లాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టరన్నమాట. పురోగతిలో ఉన్న పనులు మాత్రం యధావిధిగా కొనసాగుతాయి. నవంబర్ 3న తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 3న నోటిఫికేషన్ విడుదల, నా మినేషన్‌ల దాఖలుకు నవంబర్ 10 చివరి తేదీగా, స్క్రూటిని 13న, నామి నేషన్‌ల ఉపసంహరణకు 15 చివరి తేదీగా, అదే నెల 30న ఎన్నికలు నిర్వ హించి డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక ఇప్పటి నుండి అధికార యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణలో తలమునకలై ఉంటుండగా రాజకీయ పార్టీలు తమ భవితవ్యాన్ని వెతుక్కునే పనిలో బిజీగా ఉంటాయి. కాగా ఓటర్లకు డిమాండ్ బాగానే ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. రాజకీయ పార్టీలు సకల వనరులు మద్యం, మనీ, మానవ వనరులు (కార్యకర్తలు) భారీగానే సమకూర్చుకున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల కోడ్ కూసినందుననేటి నుండి డబ్బు రవాణా చేయడం కుదరని పని కావడంతో ఇప్పటికే క్షేత్ర స్థాయిల్లోకి ఆర్థిక వనరులు చేరుకున్నాయి. అలాగే మద్యం కూడా ఎక్కడికక్కడ ఈ పాటికే ఎన్నికలకు సరిపోయుంత సరఫరా అయిందని చెబుతున్నారు. ఎవరికి ఏది కావాలన్నా, ఏం కోరుకున్నా అన్నీ సమకూరుతాయి, సరఫరా అవుతాయి కాని నేటి నుండి ఎన్నికలు ముగిసే వరకు అంతా గప్ చుప్.

కాన్షీరాంకు ఘన నివాళి

నవతెలంగాణ-మరిపెడ

బహుజనులకు రాజ్యాధికారం సాధించుడే కాన్సిరాంకు నిజమైన నివాళి అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కాన్షీరాం 17వ వర్ధంతిని బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగు కాన్షీరాం వర్ధంతి సభకు డోర్నకల్ నియోజకవర్గం నుండి బిఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ గూగుల్ పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది నాయకులు బయలుదేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ జినక సువార్త కృష్ణమూర్తి, నాయకులు పత్తేపురపు అర్జయ్య, బాష్పంగు గురవయ్య,రాయిండ్ల బిందుప్రియ, లెంకల సైదులు, ప్రవీణ్, నవీన్, రీతు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ కోర్టుకు శంకుస్థాపన

నవతెలంగాణ-గార్ల

ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా సహకారంతో 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బాస్కెట్ బాల్ సిమెంట్ కోర్టు నిర్మాణ పనులకు ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ సీనియర్ హెచ్ యం.ఎస్ వెంకటేశ్వర్లులతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఎన్నో ఏండ్లుగా స్థానిక క్రీడ కారుల విన్నపాలు విన్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా క్రీడాకారులకు సౌకర్యంగా కోర్టు మంజూరు చేయడం పట్ల క్రీడ కారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే హరిప్రియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, క్రీడాకారులు సూత్రపు జ యశంకర్, తోడేటి రాము, కత్తుల ప్రశాంత్, రెడ్డిమల్ల ఉమేష్, అలవాల పవన్, బూర్ల శేఖర్ స్కూల్ చైర్మన్ కోల కుమార్ గౌడ్, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, ఎస్.రాజు యాదవ్, ఎస్ కె.యాకూబ్ పాషా, వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు మండలంలో కాంగ్రెస్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించే కాంగ్రెస్ సంకల్ప యాత్ర, జెండా ఆవిష్కరణకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నేడు ఉదయం 8 గంటలకు రామచంద్రు తండా, 10 గంటలకు రెడ్డికుంట తండా, సాయంత్రం 4 గంటలకు బొమ్మకల్లు, 6 గంటలకు చిట్యాల గ్రామాల్లో కాంగ్రెస్ సంకల్ప యాత్ర, జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో కొమరం భీమ్ సెంటర్‌లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం పార్దు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మండల ప్రధాన కార్యదర్శిగా బొల్లి మల్సూర్‌ను నియమించడం జరిగింది. రాబోయే కొమరం భీం వర్ధంతి కార్యక్రమాలను చేపట్టాలని, అలాగే మండలంలో చేపట్టే కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించడం జరిగింది. భవిష్యత్తులో తుడుం దెబ్బ కార్యక్రమాలు మండలంలో పటిష్టంగా చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా నాయకులు చింత సమ్మయ్య, తాటి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఈసం సుబ్బయ్య, కుంజ విక్రమ్, బుర్ర శీను, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రోద్భలంతోనే చేరికలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ధన్నసరి గ్రామంలో అధికార పార్టీ నాయకులు ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి సంక్షేమ పథకాలు ఇస్తామని అనేక ప్రోద్భలానికి గురిచేసి పార్టీ కండువా కప్పుకుంటేనే ఈ యొక్క సంక్షేమ పథకాలు అందుతాయని ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. ఒకరో ఇద్దరో పార్టీ మారడం వారికి ఇష్టం లేకపోయినా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో బిఆర్ఎస్ కండువా కప్పడం జరిగింది. దన్నసరి గ్రామం ఎప్పటికైనా కాంగ్రెస్ కంచుకోటని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ చెప్పారు. ప్రజలు తిరగబడే రోజులు తొందరలోనే ఉన్నాయని నియంత పాలన తరిమి తరిమి కొట్టే వరకు నిద్రపోయేది లేదని చెబుతూ అతి త్వరలోనే బీఆర్ఎస్ నుండి సీనియర్, జూనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరడం జరుగుతుందని, ఎన్నికకేదైనా గెలుపు కాంగ్రెస్‌దేనన్నారు.ఈ సమావేశంలో మాలి సుధాకర్,పింగిలి ప్రసాద్, ఇనగాల సురేష్, దొమ్మటి సంపత్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నేతల హడావుడి..?

ఉరుకుల పరుగులతో పనులు ప్రారంభం...!

నవతెలంగాణ-మరిపెడ

ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి బీఆర్ఎస్ నేతలు మున్సిపాలిటీలో హడావుడి చేశారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూరతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఉరుకులు, పరుగులతో పనులను ప్రారంభించారు. వాస్తవానికి ఈ పనులకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఇటీవల కాలంలోనే శంకుస్థాపనలు చేయగా నవీన్ రావు పనులు ప్రారంభించారు. మున్సిపాలిటీ పట్టణంలోని డ్రైనేజీ మరమ్మతులు, సీసీ రోడ్లు, వరద కాలువ, తదితర పనుల కోసం సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్ల నవీన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో 1 వార్డు నుండి 15 వ వార్డులలో సీసీ రోడ్లు డ్రైనేజీ పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు.వారి వెంట మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర కుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బానోతు రామ్ లాల్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, మరిపెడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పార్టీ ఎస్టిసెల్, ఎస్సీసెల్, బిసి సెల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం : రమేష్

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నునావత్ రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ప్రయోజనం జరిగింది లేదని, మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిందన్నారు. జరగనున్న యుద్ధక్షేత్రంలో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకుబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, గాజుల గట్టు గ్రామ సర్పంచ్ పడిగే వసంత, గాజుల గట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లికట్టే వెంకన్న, మండల నాయకులు గోపగని యదగిరి గౌడ్, సుర గంగయ్య,గుర్రం సుదర్శన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి జావేద్ పాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ ఇస్తే ప్రజలకు సేవ చేస్తా

నవతెలంగాణ-గార్ల

అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి నియోజకవర్గ ప్రజలకు సేవలు చేస్తానని అ పార్టీ నియోజకవర్గ నాయకులు గుగులోత్ రవి నాయక్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో నియోజకవర్గ, మండల నాయకులు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, జవహర్ లాల్, బిక్షపతి, నాని, వెంకటేష్ తదితరులు ఉన్నారు.